విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

యూరియా కృత్రిమ కొరత

- అమ్మకాలు నిలిపేసిన వ్యాపారులు
- ఆర్‌బికెల్లోనూ అందని వైనం
- పట్టని అధికారులు
- పక్క మండలాల్లో కొనుగోలు చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-గుర్రంకొండ

కాలం ఏదైనా వ్యవసాయమే తమ జీవన విధానమని, తాము జీవిస్తూ పది మందికి అన్నం పెడుతూ మరణించేంత వరకూ అన్నదాతగానే ఉండాలని కష్టనష్టాలకు ఓర్పుతో నేర్పుతో రైతులు వ్యవసాయం సాగిస్తున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటున్నామన్న హామీలను నీటిపై బుడగల్లాగా మారాయి. ఈ సీజన్లో మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో వరి, టమోటా, మిరప, తదితర పంట సాగవుతున్నాయి. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించడంతో రైతులు పక్క మండలాలకు వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితి. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఎరువులు కావాల్సిన రైతులు కియోస్క్ వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంది. అయితే వివరాలు నమోదు

పొలంలో యూరియా చల్లుతున్న రైతు

చేసుకున్నా వ్యవసాయ అధికారులు ఎరువులను సకాలంలో అందించడం లేదని రైతులు వాపోతున్నారు.

అమ్మకాలు నిలిపేసిన వ్యాపారులు

ప్రభుతం నిర్ణయించిన ధరలకు యూరియాను అమ్మాల్సిన వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఎంఆర్‌పి ధరలకు అమ్మలేమని, అధిక లాభాలు ఉంటే తప్ప వ్యాపారం నడవదని యూరియా జాడని లేకుండా మూకుముడిగా అమ్మకాలను నిలిపివేశారు. మండలంలో సుమారు 15 ఫెర్టిలైజర్ షాపులు ఉన్నాయి. గతంలో 45 కిలోల యూరియా ఎంఆర్‌పి ధర రూ.270 ఉండగా రూ.350 నుంచి 380 వికరిస్తుండేవారు. మూడు నెలల మునుపు విజిలెన్స్ అధికారులు దాడి చేసి మండల కేంద్రంలోని రెండు షాపులకు రూ.30 వేల నుంచి రూ.70 వేల వరకు జరిమానా విధించారు. ఎంఆర్‌పి ధరలకు అమ్మ లేమని మిగిలిన మండలంలో ఉన్న షాపు యజమానులు అందరూ మూకుముడిగా యూరియా అమ్మకాలను నిలిపివేశారు.

ఇబ్బందుల్లో రైతులు

మండలంలో సాగు విస్తీర్ణం బట్టి ఎరువులను అందించాల్సి ఉంది. ఈ సీజన్లో వర్షాలు బాగా పడుతుండడంతో భూగర్భజలాలు పెరిగి వరినాట్లు ఊపందుకున్నాయి. వరి పంటకు అవసరమైన మేర యూరియాను వినియోగించాల్సి ఉంది. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం రెండు విడతలకు ఎకరాకు 50 కిలోల కాంప్లెక్స్ ఎరువులు, వంద కిలోల యూరియా వేయాలి. వ్యాపారులు మూకుమ్మడిగా యూరియా అమ్మకాలను ఆపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆర్‌బికెల్లోనూ అందని వైనం

రైతులకు ఆర్‌బికె కేంద్రాల్లో వారికి అవసరమైన ఎరువులను అందించాల్సి ఉంది. అయితే మండలంలోని ఏ ఒక్క ఆర్‌బికెల్లోనూ ఎరువులు అందుబాటులో లేవు. యూరియా కావాల్సిన రైతులు పక్క మండలాలకు వెళ్లి కొనుగోలు చేసుకుంటున్నారు.

పట్టించుకోని అధికారులు

మండలంలో ఉన్న ఫెర్టిలైజర్ షాపు యజమానలు యూరియా బస్తాపై రూ.50 నుండి రూ.వంద అదనంగా

వరి నాట్లు వేస్తున్న కూలీలు

అమ్మినప్పుడు అధికారులు పట్టించుకోలేదు. కొంత మంది రైతులు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసి దాడులు చేయించారు. అప్పటి నుంచి షాపు యజమానులు యూరియా అమ్మడం నిలిపివేశారు. ఇప్పుడు కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. వ్యాపారులపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

– రమేష్‌బాబు, ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు,

యూరియా దొరకడం లేదు

వరి, పాడి పశువుల మేతకు మొక్కజొన్న, జొన్న, సజ్జ పశు గ్రాసానికి ఎక్కువగా యూరియా అవసరం అవుతుంది. నాలుగు నెలలుగా మండలంలో యూరియా విక్రయాలు పూర్తిగా ఫెర్టిలైజర్ షాప్ యజమాను నిలిపివేశారు. ప్రక్క మండలాలకు వెళ్లి యూరియా తెచ్చుకోవలసిన దుస్థితి ఏర్పడింది. తక్షణం యూరియా సరఫరా చేయాలి.

- మౌలా, రైతు, రంగసముద్రం.

వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం

ఫర్టిలైజర్ షాపుల యజమానులు యూరియా అమ్మకాలు నిలిపివేయడం వాస్తవమే. రైతులకు యూరియా కొరత రాకుండా తగు జాగ్రత్త తీసుకుంటాం. యూరియా అమ్మకాలను నిలిపివేసిన యజమానులపై చర్యలు తీసుకుంటాం.

- రత్నమ్మ, ఎఒ, గుర్రంకొండ.

66 గ్రామాల్లో రీసర్వే పూర్తి

- విలేకరుల సమావేశంలో కలెక్టర్ గిరీష వెల్లడి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా జిల్లాలో 471 రెవిన్యూ గ్రామాలకు గాను మొదటి విడత రీసర్వేలో భాగంగా ఇప్పటి వరకు 66 గ్రామాలలో రీ సర్వే పూర్తయిందని కలెక్టర్ గిరీష తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు–భూ రక్ష కార్యక్రమంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీసర్వే పూర్తయిన 66 గ్రామాలకు గాను, నేటి వరకు మూడు రెవెన్యూ డివిజన్లలోని 39 గ్రామాల్లో 4100 పైచిలుకు భూ యజమానులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. మరో 10 వేలకుపైగా భూ హక్కు పత్రాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. రైతులు, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా వందేళ్ళ తర్వాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ రీసర్వేలో భాగంగా సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా వున్న హద్దు తగాదాలు, భూమిపై హక్కు కలిగిన వారసుల యొక్క పేర్లు, భూ రికార్డుల్లో నమోదు చేసుకోని సాగుదారులను భూరి కార్డుల్లో నమోదు చేయడం వంటి చాలా సమస్యలు రెవెన్యూ, సర్వే శాఖలు పరిష్కారం చేశాయన్నారు. జిల్లాలోని రైతులు, భూయజమానులు రీసర్వే సమయంలో అధికారులకు సహకరించాలన్నారు. జిల్లాలో భూములు ఉండి ఇతర ప్రాంతాలలో, నగరాల్లో ఉన్న ఎవరైనా రైతులందరూ తమ వద్ద ఉన్న భూ సంబంధిత ధ్రువపత్రాలను, హక్కు పత్రాలు తీసుకుని వచ్చి ఇస్తే వారికి రీ సర్వే భూ హక్కు పత్రాలు అందజేస్తామని తెలిపారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో హక్కు నమోదు ప్రక్రియలో ఏవైనా తప్పులు దొర్లినా కూడా ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల నమోదు చట్టం 1971, సెక్షన్ 3 సబ్ సెక్షన్ (3) ప్రకారం హక్కుదారులు సంవత్సరం లోపల తహశీల్దారుకు సంబంధిత హక్కు పత్రాలతో హాజరైన వారి హక్కులను భూ రికార్డుల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. భూములకు సంబంధించి ఉన్న చిన్న చిన్న సమస్యలు కూడా రే సర్వే వల్ల పరిష్కారం అవుతాయన్నారు. వారసత్వ భూ ఆస్తులు, అన్నదమ్ములు ఉమ్మడిగా ఉండి ఇంకా డివిజన్ చేసుకొని వారు, ఖాతా నెంబరు, ఎల్పిఎం నెంబరు తదితరాలు లేని వారందరూ సర్వే చేస్తున్న అధికారుల ఎదుట హాజరై తగిన పత్రాలు సమర్పించి తమ తమ పేర్లతో డివిజన్ చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నామన్నారు. చాలా మందికి రీసర్వే పై అవగాహన లేదున్నారు. రైతులకు విజ్ఞప్తి చేయడమేమంటే వారు భూమి మీద అనుభవంలో ఉంటారున్నారు. తల్లిదండ్రులు నుంచి వచ్చే ఆస్తులను అన్నదమ్ముల మధ్య డివిజన్, పార్టిషన్ చేసుకొని ఎలాంటి అగ్రిమెంట్, పత్రాలు లేకుండా కూడా ఉంటారు. అలాగే చాలావరకు నోషనల్ ఖాతా, ఎల్పీఎమ్ ఖాతా నెంబర్ లేకుండా కొనసాగుతూ ఉంటారున్నారు. రీ సర్వే ద్వారా వారికి ఎల్పిఎం, ఖాతా నెంబర్ ఇస్తామన్నారు. ఈ చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం అవుతాయిన్నారు. రీసర్వేకి ఒక మేజర్ గైడ్ లైన్, మేజర్ ఆబ్జెక్టివ్ ఏమంటే ఎవరు ఎంత భూమి ఉందో అంత భూమికి వారికి హక్కు ఉంటుందిన్నారు. ఎక్కడైనా వచ్చినా అది పాయింట్ 01 శాతం మాత్రమే ఉందని, అధికారికంగా భూహక్కు పత్రాలను జారీ చేస్తున్నందున ఇబ్బందులు ఏర్పడని విలేకరుల అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. భూమికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేని వారికి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కానీ, అడంగల్ కానీ, రెవిన్యూ రికార్డులు కానీ ఏదో ఒక పత్రం ఇచ్చి ఉంటారున్నారు. భూమి పైన హక్కు ఉందని వారి వద్ద ఉన్న డాక్యుమెంట్ ఏదైనా తీసుకుని వస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటాంన్నారు. వారసత్వ భూములు, పట్టా ల్యాండ్ ఉండి ఎలాంటి రికార్డు లేని వారి విషయంలో రెవిన్యూ రికార్డుల్లో పేర్లు ఉన్న వారికి ఎలాంటి ఇబ్బంది రాదున్నారు. రెవెన్యూ రికార్డుల్లో లేకుండా భూమి అనుభవంలో ఉన్నామని తెలిపినప్పుడు మాత్రమే భూ హక్కురికార్డులు అవసరం అవుతాయినరు. పట్టా ల్యాండ్ అయ్యుండి అనుభవములో ఉండి ఎటువంటి రికార్డులు లేకున్నప్పుడు రెవిన్యూ రికార్డుల్లో సదరు పట్టా పరిశీలించి పేర్లు ఉన్నప్పుడు తగిన చర్యలు తీసుకుంటామున్నారు. రాయచోటి పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, కొత్త కలెక్టరేట్ పవన నిర్మాణం, శిల్పారామం, నగరవనం, పార్కులు, సెంట్రల్ మీడియన్ తదితరాల ఏర్పాటు కూడా వేగవంతంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాలకే వినియోగిద్దాం

త్వరలో కొత్తపల్లెలో భూగర్భ డ్రెయినేజీ పనులు
రాణా సర్కిల్‌కు ఎంబి.చౌక్‌గా పేరు మార్పు
మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి
కమిషనర్‌పై మహిళా కౌన్సిలర్ ఆగ్రహం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జిల్లా కేంద్రమైన రాయచోటి చుట్టు పక్కల గల ప్రభుత్వ భూములు పరిరక్షించడం, వాటిని ప్రజావసరాలకే వినియోగించేలా చూడడం అందరి బాధ్యత అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాయచోటిలో ప్రజలకు అన్ని వసతుల కల్పనకు కృషిచేస్తున్నామన్నారు. రాయచోటికి సమీపంలోని దిగువ అబ్బ వరం వద్ద 26 ఎకరాల ప్రభుత్వస్థలాన్ని స్టేడియం నిర్మాణం కోసం సేకరించినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఎగువ అబ్బవరం వద్ద 76 ఎకరాల భూమిలో నగరవనం ఏర్పాటుతో పాటు కంచాలమ్మ చెరువులో పర్యాటకులకు బోటింగ్ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. షాదీఖానా ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ పనులు జరుగుతున్నాయన్నారు. ముస్లిముల శ్మశాన వాటికల ప్రహరీల నిర్మాణ పనులను రూ. 42లక్షలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నారాయణరెడ్డిపల్లె జగనన్న కాలనీకి బిటిరోడ్డు నిర్మాణం, ఎంఐజి లేఔట్ కు అవసరమైన ప్రతిపాదనలు సక్రమంగా తయారు చేయడం లేదంటూ మున్సిపల్ డీఈ సుధాకర్ నాయక్ పై ఎమ్మెల్యే ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని వీధులలో జరగాల్సిన భూగర్భ డ్రెయినేజీ పనులు జనసంచారం లేని ప్లాట్లలో చేపడుతున్నారంటూ కౌన్సిలర్ కొలిమి హరూన్ బాష ఆరోపించారు. జనసంచారం ఉన్న కొత్తపల్లె ప్రాంతంలో మొదటగా పనులు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. కౌన్సిలర్లు కాని వారిని సమావేశాలకు అనుమతించవద్దంటూ ఎమ్మెల్యే కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. లక్షలు పెట్టి కొనుగోలు చేసిన వాక్యూమ్ క్లీనర్ నిరుపయోగంగా ఉందని, వెంటనే వినియోగంలోకి తేవాలని కౌన్సిలర్లు సాదక్ అలీ, నరసింహారెడ్డి, హరూన్ బాష కమిషనర్‌ను కోరారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే వాక్యూమ్ క్లీనర్‌ను మరమ్మతులు చేయించి పట్టణంలోని ప్రధాన రోడ్లను శుభ్రపరిచేందుకు వినియోగించాలంటూ కమిషనర్ రాంబాబుకు సూచించారు. ప్రజల కోరిక మేరకు బండ్ల పెంట ప్రాంతాన్ని హజరత్ సయ్యద్ యూసుఫ్‌షా ఖదిరి వీధి అలాగే రాణా ప్రాంతాన్ని ఎంబి చౌక్‌గా పేర్లను మారుస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. కౌన్సిలర్లు ఏదైనా కాంట్రాక్టు పనిచేస్తే తక్కువ మొత్తంలో బిల్లులు, ఆదేపనిని కాంట్రాక్టర్లు చేస్తే మరోరకంగా బిల్లులు చేస్తున్నారంటూ గౌస్ ఖాన్, హరూన్, నరసింహారెడ్డి, సాదక్ అలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గడప గడపకు గుర్తించిన సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణం పైభాగం నుంచి వెళ్తున్న 33 కెవి విద్యుత్ లైన్ మార్పుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలంటూ ఎఈ పీరాను సూచించారు. రేషన్ కార్డులలో పేర్ల మార్పుకు అవరోధంగా మారిన సాధికార సర్వేలో మార్పులు చేర్పులపై సిఎంతో చర్చించామంటూ చెప్పారు. కౌన్సిలర్ విజయమ్మ మాట్లాడుతూ పారిశుధ్య విభాగం కార్మికులను కొందరిని ఆఫీసు పనులతో వినియోగించుకో వద్దంటూ ఎన్ని పర్యాయాలు చెప్పినా కమిషనర్ పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. తాము సమావేశాలకు రాకపోతే గైహజరును రెడ్ మార్క్ తో చూపుతున్నారని, ఇతరులు రాకపోయినా తరువాత వారివద్ద సంతకాలు చేయించుకుంటున్నారంటూ అగ్రహించారు. పక్షపాతంగా వ్యవహరిస్తున్న కమిషనర్ పై చర్యలు తీసుకోవాలంటూ ఆమె డిమాండ్ చేశారు. రాణా వద్ద నుంచి సుండుపల్లె మార్గంలోని తిరిగే ప్రాంతంలో గుంతలు, మిట్టలుగా ఉన్న ప్రాంతంలో రోడ్డువేయాలంటూ కౌన్సిలర్లు కోరారు. సమావేశం లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్, అన్ని వార్డుల కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బంది

విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి : ఇఇ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని ఇఇ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో భాగంగా రాజంపేట డివిజన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది డివిజన్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కూడలి, ఆర్‌టిసి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం వాడే విద్యుత్ పరికరాలు త్రీ స్టార్ రేటింగ్ పైన ఉన్న వాటిని వాడాలని, ఎల్ఇడి లైట్లు వాడాలన్నారు. అవసరం లేనప్పుడు స్విచ్ ఆఫ్ చేయాలని తెలిపారు. ఎసిలను రిమోట్‌తో ఆఫ్ చేసిన తరువాత స్విచ్ కూడా ఆఫ్ చేయాలని తెలిపారు. ఇలా చేయటం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకుంటూ భావితరాలకు మిగులు విద్యుత్తును అందించుటకు వీలవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్ డిఇఇలు సురేంద్రనాథ్, మొరలిధర్‌రెడ్డి, ఎఎఇ గంగయ్య, ఎఇలు చంద్రశేఖర్, ఉమాపతి, రామకృష్ణ, షఫీ, ఈశ్వర్ రాజు, విజయకుమార్ రెడ్డి, చలపతి, యోగానంద, బాలకృష్ణ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి చెకుముకి పరీక్ష

ప్రజాశక్తి- మదనపల్లి అర్బన్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి పరీక్ష ఆదివారం రాయచోటిలోని డైట్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కరుణాకర్, ప్రకాష్‌రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పరీక్షను నిర్వహించి వారిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు జిల్లా స్థాయి పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్ష అనంతరం విజేతలకు సర్టిఫికెట్స్, జ్ఞాపికను అందజేస్తామన్నారు. జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన : టిడిపి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాచర్లలో టిడిపి నాయకులపై దాడులకు పాల్పడడం రాష్ట్రంలో అరాచక పాలనకు నిదర్శనమన్నారు. నాయకులపైన, కార్యాలయాలపైన దాడులు చేసి విధ్వంసం సృష్టించి భయభ్రాంతులకు గురి చేయడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వైసిపి గుండాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఒ సుజాత అన్నారు. ఫోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నెలసరిపై అవహగానా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని తెలిపారు. శనివారం స్థానిక మదనపల్లిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క బాలిక నెలసరిపై సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. నెలసరి సమయంలో తగినటువంటి పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. మనం తీసుకొనే ఆహారం బట్టి మన రుతుస్రావం ఆధారపడి ఉండదని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి గ్రామ/కాలనీలలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉండి, బాల్య వివాహాలు నిర్వహించు సమయంలో పోలీస్ లేదా మహిళ శిశు సంక్షేమశాఖ సిబ్బందికి తెలియచేసి బాల్య వివాహాలు నివారించాలన్నారు. వన్ టౌన్ ఎఎస్ఐ సావిత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్క బాలిక వారి వ్యక్తిగత విషయాలలో గోప్యత పాటిం చాలని తెలిపారు. డిజిటల్, సోసియల్ మీడియాతో జాగ్రత్తలు పాటించాలన్నారు.

విద్యార్థికి మెమోంటో ఇస్తున్న సిడిపిఒ సుజాత

మెరుగైన వైద్య సేవలందించండి

- డిసిహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి వచ్చే ఏ ఒక్కరూ వైద్యం సరిగా అందడం లేదని బయటకు వెళ్లే పరిస్థితి ఉండకూడదన్నారు. ఆసుపత్రిలోని వైద్యులందరూ కలసికట్టుగా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఆసుపత్రిలో అన్ని వాటికి వైద్యులు అందుబాటులో ఉన్నారని, వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలన్నారు. వివిధ సమస్యలపై వచ్చే వారికి ఎక్స్‌రే, ఇసిజి, రక్తపరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని, ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రుల్లోనే ఉచితంగా వైద్యం పొందాలని సూచించారు. అనంతరం వార్డులు, ఎక్స్‌రే, ఇసిజి గదులు, నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. 50 పడకలతో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని త్వరతిగతిన పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం, డాక్టర్లు సోని, లేఖ్య, హర్షిత రెడ్డి, గురుస్వామి, సిబ్బంది సుధాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

సిబ్బంది పనితీరుపై ఆరా తీస్తున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్

విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

ఘనంగా విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక ఎన్‌జిఒ హోంలో శనివారం అఖిలభారత విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని మదనపల్లి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్‌జిఒ హోం మదనపల్లి శాఖ అధ్యక్షులు ఎస్.నరసింహారెడ్డి, కార్యదర్శి రెడ్డిశేఖర్, ఎటిఒ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ఎస్‌టిఒ ఎం.భూమాశంకర్, ఎటిఒ రెడ్డప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగులైన 29 మందిని ఘనంగా సన్మానించారు. అఖిలభారత విశ్రాంత ఉద్యోగుల మదనపల్లి శాఖ కార్యదర్శి ఎన్.మునిగోపాలకృష్ణ మాట్లాడుతుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, కార్యక్రమ నిర్వహణకు తోడ్పాటున అందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి నరసింహులు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, గౌరవాధ్యక్షులు రామయ్య, జిల్లా సభ్యులు వెంకటరమణ, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు

మహాసభలను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 22, 23వ తేదీలలో రాయచోటి ఆర్ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించే సిఐటియు జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి చిట్వేలి రవికుమార్ పేర్కొన్నారు. ఆర్అండ్‌బి కార్యాలయం వద్ద శనివారం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాల ముసుగులో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని పేర్కొన్నారు. 72 రకాల జిఒల కాలపరిమితి ముగిసినా సవరించలేదని తెలిపారు. కనీస వేతనాలు పెంచలేదన్నారు. తదితర అంశాలు, హక్కుల సాధన కోసం నిర్వహించే సభలకు కార్మికులు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ ఓబయ్య పాల్గొన్నారు.

గర్భిణీకి రక్తదానం

రాయచోటి టౌన్: పట్టణ పరిధిలోని గాలివీడు మండలం పెద్దూరుకు చెందిన ప్రశాంతి అనే గర్భిణీకి శనివారం పురిటి నొప్పులతో ఓ ప్రవేటు ఆసుపత్రిలో చేరారు. ఆమెకు రక్తం తక్కువ ఉండడంతో డాక్టర్లు అత్యవసరంగా బి నెగిటివ్ రక్తం కావాలని వారి బంధువులకు తెలియజేశారు. వారు హీబా బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు హరాన్ మహమ్మద్ అలీని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన లోకేష్ అనే యువకుడితో శ్రీ దీప బ్లడ్ సెంటంలో బి నెగిటివ్ రక్తదానం చేయించి గర్భిణీకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి నెగిటివ్ రక్తం అరుదుగా దొరుకుతుందని తెలిపారు. కార్యక్రమంలో శేఖర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రసాద్ పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న లోకేష్

ప్రజలందరికీ శుద్ధిజలం : 'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

నియోజకవర్గ ప్రజలందరికీ శుద్ధిజలం అందించడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 31, 32వ వార్డులు, సయ్యద్ యూసుఫ్ షాఖాద్రీ వీధిలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన 2000 ఎల్‌పిహెచ్ సామర్థ్యం గల మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రారంభించారు. ఈ ప్రాంతాలలో మినరల్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు కావడంపై ఆ ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. తమకు శుద్ధిజలం అందించినందుకు మినరల్ వాటర్ ట్యాంకుల ఏర్పాటుకు కృషిచేసిన శ్రీకాంత్‌రెడ్డికి స్థానిక కౌన్సిలర్లుకు ఆప్రాంతాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్ గువ్వల లక్ష్మిదేవి, బుజ్జిబాబు, వైసిపి మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, అలీ నవాజ్ ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, మదన మోహన్‌రెడ్డి, ఫయాజ్ అహమ్మద్, అల్తాఫ్, ఆసీఫ్ అలీఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు జాకీర్ హుసేన్, నవరంగ్ నిస్సార్, నాయకులు కొలిమి ఛాన్‌బాషా, ఎస్‌పిఎస్ రిజ్వాన్, రియాజ్, గౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, జానం రవీంద్ర యాదవ్, అన్నా సలీం, జయన్న నాయక్, భాస్కర్, జబీఉల్లా, హజరత్ ఖాదర్ వలీ పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

బస్టాండ్‌లో కంపచెట్లు తొలగింపును పరిశీలిస్తున్న డిపో మేనేజర్ ధనుంజయ

అన్ని వసతులతో బస్టాండ్‌ను ప్రారంభిస్తాం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ప్రయాణీకులకు అన్నివసతులు ఏర్పాటు చేసి ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి ప్రారంభిస్తామని డిపో మేనేజర్ ధనుంజయ తెలిపారు. శనివారం బస్టాండ్ వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల నుంచి మూతబడ్డ బస్టాండ్‌ను అన్ని హంగులతో తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తాగునీరు, మరు గుదొడ్లు లాంటి మౌళిక వసతులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. లక్కిరెడ్డిపల్లి మీదుగా వచ్చే సర్వీసులు బస్టాండులో ఆపుతాయని పేర్కొన్నారు.

డిప్యూటీ తహశీల్దార్‌గా చంద్రశేఖర్

కలకడ : మండల రీసర్వే డిప్యూటీతహసిల్దార్‌గా చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై మండల రీసర్వే డిటిగా బాధ్యతలు చేపట్టినట్లు తహశీల్దార్ రాము తెలిపారు. భూముల రీసర్వేను నిష్పక్షపాతంగా నిర్వహిస్తామని డిటి తెలిపారు.

పెన్షనర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో గల పెన్షనర్ల సంఘం కార్యాలయంలో శనివారం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతనకమిటీ గౌరవ అధ్యక్షులుగా బి.వి.వెంకటకృష్ణయ్య, ఎస్.నారాయణరాజు వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా పి.శంకరయ్య, అధ్యక్షులుగా ఎస్.లక్ష్మికుమార్ ఉపాధ్యక్షులుగా డి.చంద్రశేఖర్, కార్యదర్శిగా జి.శివశంకర్‌రాజు, కోశాధికారిగా వి.ప్రహ్లాద, సభ్యులుగా ఎం.చెంచురత్నం, సి.సుబ్బారెడ్డి, ఎం.సుబ్బరాజు, ఎన్.మైకేల్ మనోహర్. జి.సుబ్బరాయుడు. పి.శివశంకర్‌లను నియమించారు. అనంతరం గౌరవాధ్యక్షులను దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పెన్షనర్లు పి.రాజ మోహన్‌రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల కేంద్రం తంబళ్ల పల్లిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు చేప ట్టినట్లు సర్పంచ్ నీలూఫర్ తెలిపారు. శని వారం విలేకరులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు ముంద స్తు సూచన లతో పారిశుధ్య పనులు చేపటినట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా చెత్త కుప్పలు తొలగించడం, మురుగునీటి కాలువలు శుభ్రపరచడంతో పాటు దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ఆశయంగా కృషి చేస్తానని చెప్పారు.


మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి

మాజీ ఎమ్మెల్యే సేవలు మరువలేనివి : జడ్పీ ఛైర్మన్

ప్రజాశక్తి-వీరబల్లి

దివంగత మాజీ ఎమ్మెల్యే గాలివీటి విశ్వనాథరెడ్డి నియోజకవర్గానికి చేసిన సేవలు మరువ లేనివని జెడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి అన్నారు. శనివారం వీరబల్లిలో జరిగిన మాజీ ఎమ్మెల్యే ఆరవవర్ధంతి కార్యక్రమానికి ఆకేపాటి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన కుమారులు మాజీ ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, మురళీ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. సుండుపల్లి, వీరబల్లి వైసిపి నాయకులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, వీరబల్లి వైసిపి నాయకులు గాలివీటి వీర నాగిరెడ్డి, టిడిపిమండల సీనియర్ నాయకులు తాటికుంట్ల శ్రీధర్ రెడ్డి, వీరబల్లి సొసైటీ అధ్యక్షులు కల్లూరి రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యకర్తలకు, నాయ కులకు, ప్రజ లకు భోజన వసతిని ఏర్పాటు చేశారు.

సేవకు సుదీర్ఘ ప్రతిఫలమే పెన్షన్

ప్రజాశక్తి-కలికిరి

సుదీర్ఘకాలం సభ్య సమాజానికి సేవలు అందించినందుకు గౌరవప్రదమైన జీవనం గడవడానికి ప్రభుత్వం ఇచ్చే ప్రతిఫలమే పెన్షన్ అని, రిటైర్డ్ ఉద్యోగుల హక్కు అని ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వై. ఆదినారాయణరెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి సి.సురేంద్రరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కవి, వేంపల్లి అబ్దుల్ ఖాదర్ అన్నారు. కలికిరి షాది మొహల్లో శనివారం జరిగిన జాతీయ పెన్షన్‌డే సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి, న్యాయ పోరాట ఫలితంగా పెన్షన్ విధానం అమలు అయ్యిందని పేర్కొన్నారు. 1889 లో ఈ పెన్షన్ విధానానికి బీజం వేశారని, 1981లో కుటుంబ పెన్షన్ అమలు జరిగిందని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి యశ్వంతరావు చంద్రనూడ్ ఇందుకు తీర్పు ఇచ్చారని వ్యాఖ్యా నించారు.ఆయాశాఖల రిటైర్డ్ ఉద్యోగులు ఎం.సుబ్బరాజ శెట్టి, ఎం పంచరత్నమ్మ, సి.సత్యనారాయణ రావు, వై.కృష్ణారెడ్డి, శంకర్ రెడ్డిలను శాలవుల కప్పి సన్మా నించారు.కార్యక్రమంలో ఎస్ మస్తాన్ ఖాన్, దేవేంద్ర, సరోజమ్మ, వెంకటస్వామి, కాంతమ్మ, రమణ, సి నారాయణ రెడ్డి, ఆదినారాయణ, సుబ్బరామయ్య, వేణు, రమణ రెడ్డి, తదితర రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నాటు సారా వ్యాపారిపై పీడీ యాక్ట్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ఐటిఐ సర్కిల్ వద్ద నివాసముంటున కొత్తపల్లి రఘురామిరెడ్డి నాటు సారా వ్యాపారం చేస్తూ సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని, అతనిపై పీడీ యాక్టు నమోదు చేశామని ఎస్‌పి అన్బురాజన్ పేర్కొన్నారు. మూడేళ్లుగా నాటుసారాను కొనుగోలు చేయడం, అక్రమ మద్యం విక్రయించడం, రవాణా చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడేవాడని తెలిపారు. 2020 నుంచి ఇప్పటి వరకు అతనిపై 6 కేసులు నమోదయ్యాయన్నారు. ఎస్‌ఇబి ఎఎస్‌పి పూజిత పర్యవేక్షణలో కలెక్టర్‌కు పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రతిపాదనలు పంపామని తెలిపారు. శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయని, దీంతో పోలీసులు నాటు సారా వ్యాపారస్థుడిని అరెస్టు చేసి పీడీ యాక్టు చట్టం నమోదు చేశామన్నారు.

పాస్‌పోర్టు పోయినది

R.సాంబశివ, తండ్రి చెన్నకేశవులు వయసు 42 సంవత్సరాలు, ఆధార్ నెంబర్. 367312023276, డోర్ నెంబర్, 3-86-4-9-1, తారక లేఅవుట్, నీరు గట్టు వారి పల్లి, H/O.బి.కే.పల్లి, మదనపల్లి టౌన్ అండ్ మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్ర ప్రదేశ్. నాకు చెందిన పాస్ పోర్ట్ నెంబర్.U.1735020,06-,10-2022, విజయవాడ పాస్ పోర్ట్ ఆఫీస్ నుండి పొందాను. 12-12-2022 మా ఇంటి దగ్గర నుంచి నా యొక్క పాస్ పోర్ట్ ను జిరాక్స్ కోసం తీసుకొని వెళుతుండగా దారిలో జారవిడుచుకున్నాను. (పోగొట్టుకున్నాను). తిరిగి సదరు ప్రాంతంలో ఎంత వెతికిననూదొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్సు నందు తెచ్చి ఇవ్వగలరని మనవి చేసుకుంటున్నాను.

R.సాంబశివ, మదనపల్లె.

పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారునికి సన్మానం

ప్రజాశక్తి- కలకడ

రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డిని ఎంపిపి శ్రీదేవి రవి కుమార్ దుశ్శా లువాతో ఘనంగా సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో ఉన్న సమ స్యల ను ఆయ నకు తెలిపారు.

జగనన్న కాలనీలో పనుల పరిశీలన

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలపరిధిలో జరుగుతున్న పక్కాగృహ నిర్మాణాల బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంపిడిఒ లీలామాధవి తెలిపారు. శనివారం హౌసింగ్‌డే సందర్భంగా కొండయ్యగారిపల్లి, దండు వారిపల్లిలోని జగనన్న లేఅవుట్‌లలో జరుగుతున్న గృహనిర్మాణ పనులను హౌసింగ్ ఎఇ అమర్నాథ్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహనిర్మాణాలను లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ఇంజనీరింగ్ సహాయకులు చర్యలు తీసు కోవాలని సూచించారు. త్వరలో లేఅవుట లలో లింకు రోడ్లు, విద్యుత్ ఏర్పాటు, నీటి ట్యాంకర్లు వంటి మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలవ్యాప్తంగా2155 పక్కా గృహాలు మంజూరు కాగా, అందులో ఇప్పటివరకు 729 ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తి చేశారని తెలిపారు. వివిధ దశలోనివి 403, మోల్డింగ్ పూర్తి చేసినవి 357, మోడలింగ్ దశలోనివి 396, గోడలు పూర్తి చేసినవి 241 ఇళ్లు గుణాతం దశలో ఉన్నాయని తెలిపారు. 5 మంది లబ్ధిదారులు ఇప్పటివరకు నిర్మాణాలను ప్రారంభించలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ అమర్నాథ్, ఎపిఒ రమేష్, హౌసింగ్ వర్క్ఇన్స్పెక్టర్ అనూష, సిబ్బంది రవి, ఇంజనీరింగ్ సహాయకులు హేమలత, అశ్విని, పంచాయతీ కార్య దర్శి మంజునాథ్, వెల్ఫేర్ అసిస్టెంట్ రమణ పాల్గొన్నారు. **కలకడ:** మండలంలోని బాటవారిపలల్లెలో జగనన్నకాలనీని ఎంపిపి శ్రీదేవి రవి

కొండయ్యగారిపల్లిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ, హౌసింగ్ ఎఇ

కుమార్ పరిశీలించారు. లబ్ధిదారులు వీలైనంత త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టి గృహప్రవేశాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సి.హెచ్.నారాయణ, హౌసింగ్ ఎఇ రమణయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ నాగముని నాయక్, విఆర్‌ఒ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి నందిని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సూర్యశంకర,వాలంటీర్లు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో ట్రస్టు బృందం

విద్యార్థుల భవిష్యత్తుపై అవగాహన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థుల భవిష్యత్తుపై అవగాహన సదస్సును ఉయ్ ఆర్ విత్ యు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవిష్య, స్వేచ్ఛ అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు జిల్లా అధ్యక్షులు వెల్లాల లింగభాను ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యా దశ అనంతరం తమ భవిష్యత్తు సక్రమమైన దారిలో నడిపించుకోవడానికి అనేక రకాలైన జీవనోపాధి పద్ధతులు ఉన్నాయని పేర్కొన్నారు. మనం చేసే ప్రతి పని ఇతరులకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. సమాజ సేవ కోసం విద్యార్థులు చేసే సంకల్పానికి తమ సంస్థ ఎల్లవేళలా తోడ్పాటు నిస్తుందని తెలిపారు. అనంతరం ట్రస్ట్ ఉపాధ్యక్షులు స్నేహలత కౌమారదశ గురించి తెలియజేశారు. ప్రాజెక్టు టీమ్ లీడర్‌లు లోకేష్‌రెడ్డి, టి.అజిత్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం తీసుకోవలసిన నిర్ణయాలు వాటి అమలుకు కృషి చేయవలసిన విధానం, ప్రభుత్వం నుండి వచ్చే స్కాలర్ విదానాలు, వాటిని పొందటానికి తీసుకోవలసిన పద్దతులు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి కార్తీక్, హాజీ, దీపక్, చరన్, రేష్మ బాను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బోధిస్తున్న మాస్టర్ ట్రైనర్ నరసింహారెడ్డి

బోధనలో సహకారం కోసమే టీచ్ టూల్ శిక్షణ

ప్రజాశక్తి - రాయచోటి

తరగతిగది బోధనలో ఉపాధ్యాయులకు సహకారం కోసమే టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాస్టర్ ట్రైనర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. 'బోధనా సాధనాల ఆధారంగా తరగతి గది పరిశీలన' అనే అంశంపై రాయచోటిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు ఈనెల 12 నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో శనివారం ఆయన మాట్లాడుతూ పలు దేశాలలో తరగతి గదులలో బోధనా కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశోధన చేసి టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణలో తరగతి గదిలో అభ్యసన వాతావరణాన్ని ఎలా కల్పించాలి, విద్యార్థుల సామాజిక భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకొని బోధన కార్యక్రమం చేపట్టడం ఎలా వంటి విషయాలను చర్చిస్తామని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా తరగతి గదిలో నిర్వహించే బోధనాభ్యసన గురించి నిరంతరం పరిశీలన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చున్నారు. కార్యక్రమంలో కోర్సు కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు, మాస్టర్ ట్రైనర్స్ జయచంద్ర, శంకరయ్య పాల్గొన్నారు.

డప్పు, చర్మ కళాకారులకు పెన్షన్ ఇవ్వాలి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

డప్పు, చర్మ కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు పేర్కొన్నారు. శనివారం ఎస్‌సి సంక్షేమ సాధికారిక అధికారిని కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 52 సంవత్సరాలు నిండిన ప్రతి డప్పు కళాకారులకు ప్రతినెలా పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ విషయంపై అధికారి సానుకూలంగా స్పందిస్తూ డప్పు చర్మ కళాకారుల కార్మికులకు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ార్యక్రమంలో రాయలసీమ జిల్లాల ఇన్‌ఛార్జి పెడబల్లి నాగభూషణం, దళిత మిత్ర సంఘం అన్నమయ్య జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొరకోట కిషోర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై పోటీలు

ప్రజాశక్తి - రాయచోటి

వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు డిఇఒ రాఘవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల హక్కు అని పేర్కొన్నారు. వ్యాపారంలోని అనుచిత పద్ధతుల బారిన పడకుండా వినియోగదారును కాపాడాలని తెలిపారు. ఈనెల 24న ప్రభుత్వ డైట్ కళాశాలలో జిల్లాస్థాయి వినియోగదారుల సదస్సు పై వ్యాసరూప , వక్తృత్వ పోటీలు ఒంటాయనాన్రు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను 8008215541, 9440084715 నంబర్లకు వాట్సప్‌కు పంపాలని తెలిపారు.

ఎంప్లాయబిలిటీ స్కిల్స్‌పై ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - రాయచోటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నాంది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక షిరిడి సాయి మహిళా డిగ్రీ కళాశాలలో ఎంప్లాయబిలిటీ స్కిల్స్, కమ్యూనికేషన్ అండ్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై 6 రోజుల పాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ వెంకట చలమా రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న విద్యార్థులకు నాంది ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సర్టిఫికెట్ ఇవ్వనున్నామని చెప్పారు. సచివాలయం శాఖ జిల్లా అధికారి మనోహర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు చదివే రోజులలోనే తమ జీవన నైపుణ్యలను పెంపొందించుకోవాలని తెలిపారు. మహిళలు పురుషులతో పాటు సమానంగా ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని, తృతీయ సంవత్సరం విద్యార్థులు రాబోయే రోజులలో నిర్వహించే క్యాంపస్ డ్రైవ్ లలో పాల్గొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ వెంకట చలమారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపు ణ్యభివృద్ధి సంస్థ వారు తమ కళాశాలలో ఎంప్లాయబిలిటీ స్కిల్ సెంటర్ ద్వారా విద్యార్థుల నైపుణ్యలను పెంపొందించుకుంటూ ఉద్యోగ అవకాశాలు పొందటానికి కావలసిన శిక్షణలను అందిస్తున్నారున్నారు.

సయ్యద్ యూసుఫ్‌షా ఖాద్రి నగర్‌గా బండ్లపెంట వీధి

పేరు మార్పుపై స్థానికుల హర్షం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పట్టణ పరిధిలోని బండ్లపెంట వీధి పేరును సయ్యద్ యూసుఫ్‌షా ఖాద్రి నగర్‌గా మారుస్తూ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు బండ్లపెంట వీధి పేరును మార్చాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి విన్నవించారు. స్థానికుల విన్నపం మేరకు శనివారం చైర్మన్ ఫయాజ్ బాషా అధ్యక్షతన నిర్వహించిన రాయచోటి మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేరు మార్పును సూచించారు. ఎమ్మెల్యే సూచనను కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవంగా తీర్మానించడంతో బండ్లపెంటవీధి సయ్యద్‌యూసుఫ్‌షా ఖాద్రినగర్‌గా మారింది. స్థానికుల విన్నపం మేరకు స్పందించి పేరు మార్పుకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని స్థానికులు ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. శనివారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని, కౌన్సిలర్లను పేరు మార్పు చేసిన వీధికి ఆహ్వానించారు. అనంతరం సమీపంలోని దర్గాలో పేరు మార్పుపై ఎమ్మెల్యేతో కలిసి స్థానికులు, వ్యాపార వేత్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు ఘనంగా సన్మానించి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తల్లులకు సూచనలు ఇస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్

సంరక్షణతోనే శిశు మరణాల నివారణ

ప్రజాశక్తి-పీలేరు

మేలైన సంరక్షణతో శిశు మరణాల నివారణ సాధ్యమని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య తెలిపారు. శనివారం పిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి ఆదేశాల మేరకు రాయల వారిపల్లెలో జరిగిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి హాజరైన తల్లులకు శిశు మరణాలు -మేలైన సంర క్షణతో అడ్డుకట్ట అనే అంశంపై అవగాహన కల్పించారు. మహిళలు గర్భం దాల్చిన సమయం నుంచి బిడ్డకు ఏడాది వయస్సు నిండే సరికి తల్లీ, బిడ్డ తీసుకున్న పోషణ, ఆరోగ్య సంరక్షణ బిడ్డ జీవితకాలమంతా మేలైన ప్రభావం ఉంటుందని అన్నారు. కానీ, గర్భస్థ దశలో తల్లి ఎదుర్కొనే ప్రతి అనారోగ్య సమస్య బిడ్డపై చెడు ప్రభావం చూపే అవకాశం లేకపోలేదని చెప్పారు. వైద్యులు, వైద్యసిబ్బంది ఇచ్చే సూచనలు, సలహాలు పాటిస్తూ, శిశువుల ఆరోగ్య సమస్యల్ని చిన్న చిన్న జాగ్రత్తలతో ఇంట్లోనే నివారించు కోవడం సాధ్యమని అన్నారు. బిడ్డ పుట్టిన అర గంటలోపు కమ్మని తల్లి ముర్రుపాలతో ఆరంభించి ఆరు నెలల వరకు తల్లీ పాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. పసి బిడ్డను తాకే ప్రతిసారీ చేతులు శుభం చేసుకోవాలని అన్నారు. గ్లూకోజ్, చక్కర నీరు, తేనె, ఆముదం, పసరు, లాంటివి తాగించరాదని హెచ్చరించారు. బొడ్డుకు ఏమీ పూయకూడదని, శుభ్రముగా, పొడిగా ఉంచాలని తెలిపారు. డబ్బా పాలు, పాల సీసాలు, పాల పీకలు, వాడద్దని పేర్కొన్నారు. పిల్లలు ఏ చిన్నపాటి అనారోగ్య సమస్యతో బాధ పడ్తున్నా దగ్గర్లోని ప్రభుత్వ వైద్యాధికారి ఉచిత చికిత్స, సలహాలు సూచ నలు, పాటించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ వెంకటసుబ్బమ్మ, ఎఎన్ఎం వసుందర, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణిస్త్రీలు, పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.

రాజశ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఓ.ఎస్.: 108 /2022

కొండపల్లి కుమారి, భర్త రాజశేఖర్,(37) సంవత్సరములు, నాగలపురి గట్టు వీధి, పుల్లంపేట గ్రామం (మండలం), అన్నమయ్య జిల్లా. ...వాది

వర్సెస్

షేక్ మహబూబ్ బాషా, తండ్రి హుస్సేన్ సాహెబ్,(56) సంవత్సరములు, వ్యాపారం, పుల్లంపేట గ్రామం, (మండలం), అన్నమయ్య జిల్లా. ...ప్రతివాది

వాది నీపై పై కోర్టులో ఆయకపు బాకీ 12,34,000/- రూపాయలకు గాను దావా దాఖలు చేసియున్నాడు. మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల 20-12-2022 వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఈ కోర్టులో హాజరై తెలప గోరడమైనది. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//

ఓ.వి. కృష్ణారెడ్డి

వాది పరం న్యాయవాది

IN THE COURT OF THE DISTRICT JUDGE, CHITTOOR
O.P.No.41 of 2020

Between:
B.Panjanathan@Arun ...Petitioner.
And:
S.I.Blessy Siromani ... Respondent.

NOTICE TO RESPONDENT

To
S.I. Blessy Siromani,
W/o. B. Panjanathan @ Arun,
D/o. Isaac,
D.No.16-40,Shanthi Nagar,
Pathapolu village,Arogyavaram Post,
Madanapalle Mandal.

Please take notice that the Petitioner has filed the above O.P., against you for decree of divorce. The said O.P. stands posted to 23.12.2022 for your appearance before the District Judge's Court, Chittoor. Please attend before the above said Court on 23.12.2022 at 10-30 a.m. either in person or through your counsel and file your objections if any, failing which the matter will be decided exparte.

Sd/-T. TYAGARAJU,
Advocate for Petitioner
Place:Chittoor, Date:13.12.2022

టీకా కార్యక్రమంపై తనిఖీ

ప్రజాశక్తి - చాపాడు

మండలంలో గర్భిణులు, బాలింతలు, అయిదేళ్లలోపు పిల్లలకు సంబ ంధించిన ఇమ్యునైజేషన్ (టీకా) కార్యక్రమం అమలుపై శనివారం డబ్ల్యూహెచ్‌ఒ ప్రతినిధులు డాక్టర్ సురేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ పేట, అల్లాడుపల్లె, చాపాడు, పల్లవోలులో టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతివారం గ్రామాల్లో టీకా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నెలవారి టీకా పట్టికలో వేయడానికి అయిన సమయాన్ని పరిశీలించి సిబ్బంది టీకా వేయాల్సి ఉందన్నారు.అనంతరం పిహెచ్‌సిలో ఇమ్యునైజేషన్ నిల్వ ఉంచే గదిని, రికార్డును పరిశీలించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్, డాక్టర్ శ్రీవాణి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎఇ నాగరాజు

అవసరం మేరకు విద్యుత్‌ను వాడాలి : ఎఇ

ప్రజాశక్తి -కలకడ

మండల కేంద్రమైన కలకడ ఆదర్శపాఠశాలలో శనివారం విద్యుత్ శక్తి పొదుపు చేయడంలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన ట్రాన్స్కో ఎఇ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో విద్యుత్ శక్తి నిత్యావసరముగా మారిందని అన్నారు. విద్యుత్‌ను ఉత్పత్తి చెయ్యడానికి కావాల్సిన వనరులు పరిమితంగా వున్నాయని పేర్కొన్నారు. నేడు దుబారాగా విద్యుత్ నీ వాడితే రాబోయే తరం వారికి వనరులు వుండవని, మనమందరం విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఇళ్లలో ఎసిలు ఎక్కువగా విద్యుత్‌ను ఖర్చు చేస్తాయని, ఎల్‌ఇడి బల్బులు వాడాలని తెలిపారు. ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకూ విద్యుత్ శక్తి వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మలంగ్ షావలి, లైన్ ఇన్స్పెక్టర్ మస్తాన్‌వలీ, లైన్ మాన్ రెడ్డి బాషా, ఉపాధ్యా యులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనానికి వేలం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో పట్టుబడిన స్కూటీ పెప్ ద్విచక్ర వాహనానికి వేలం నిర్వహించినట్లు ఎస్ఐ ఫాతిమా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌పి ఆదేశాల మేరకు శనివారం ద్విచక్ర వాహనానికి వేలం నిర్వహించినట్లు తెలిపారు. వేలం పాటలో నలుగురు పాటాదారులు పాల్గొనగా సోమల మండలం, నెల్లిమంద గ్రామం, తెట్టుపల్లికి చెందిన కె.మగ్బుల్ సాబ్ అత్యధికంగా రూ.28,438లకు వేలం పాటలో వాహనాన్ని దక్కించుకున్నట్లు తెలిపారు. ఎస్ఐ ధ్రువపత్రాలను వేలం పాటదారునికి అందజేసినట్లు తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఫర్వీన్ తాజ్

అధికారం అండతోనే మాచర్ల విధ్వంసం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

అధికార అండతోనే మాచర్లలో టిడిపి శ్రేణులపై వైసిపి దాడి చేసిందని టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్‌తాజ్ పేర్కొన్నారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులఇళ్లు, కార్లపై వైసిపి దాడి చేస్తే పోలీసులు వారికే వత్తాసు పలకడం దారుణమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు, అలాంటి ప్రజల చేత ఎన్నుకో బడిన ప్రభుత్వాలు ప్రజలకు రక్షణగా ఉండాలన్నారు.ప్రతిపక్ష సభ్యులపై దాడి చేసి వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం ఎంత వరకు సబబని ఆమె ప్రశ్నించారు. టిడిపి శ్రేణులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చావడికిట్టన్న, ప్రభాకర్, పట్టా, చంద్రమోహన్‌రెడ్డి, మదార్‌సాబ్ పాల్గొన్నారు.

జాతీయ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రోడ్డు విస్తరణ పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-ములకలచెరువు

ములకలచెరువు నుండి మదనపల్లె మధ్య జాతీయ రహదారి-42 అభివృద్ధి విస్తరణ పనులకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి శనివారం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా సరిహద్దులో భూమి పూజ చేశారు. రూ.480 కోట్లతో చేపట్టిన ఈపనులను సత్వరమే పూర్తి చేయించి ప్రయాణాలు సులభతరం చేస్తామని అన్నారు. తంబళ్లపల్లి నియోజ కవర్గంలో అన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేశామని, మరికొన్ని రోడ్డు పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఎంపిపి ఉమామహేశ్వరి, జెడ్‌పిటిసి మోహన్‌రెడ్డి, పార్టీకన్వీనర్ మాధవరెడ్డి, సర్పంచులు సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్లు రహమత్‌బీ, సుదర్శన్‌రెడ్డి, జయచంద్ర ,రాంబాబు , రాంనాథ్, ఎంపిటిసిలు చాను, రఫీ, రవీంద్రారెడ్డి, విశ్వనాథ్, మల్లికార్జున్ రెడ్డి, నాగరాజ్ పాల్గొన్నారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలం పరిధిలోని కె.బుడ్డాయిపల్లె గ్రామంలో క్రిస్మస్ మాసం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయుట వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చునని తెలిపారు. ఆరోగ్యవంతమైన యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ దాసరి నవీన్, భోగాపార్వతమ్మ చైర్మన్ ఎం.వెంకట్‌రెడ్డి, రక్తదాన శిబిరం నిర్వాహకులు కానం డేవిడ్, సర్పంచు యన్నం రాణమ్మ, ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విజయ నరసింహ, విజయరాజు, శ్రీధర్, టి.అనిల్, డి.రవి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో కర్ణాటక వాసికి గాయాలు

ప్రజాశక్తి-ములకలచేరువు

మొలకలచెరువులో శనివారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్ణాటక వాసి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. 108 సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం, మల్లూరు గొల్లవారిపల్లికి చెందిన వెంకటప్ప కుమారుడు ఎం. నరసింహులు సొంత పనిమీద సత్యసాయి జిల్లా, ఓడిసి వద్ద వున్న అతింటికి శుక్రవారం వెళ్ళాడు. అక్కడి పని పూర్తి చేసుకుని తిరిగి ములకలచెరువుకు ద్విచక్ర వాహనంలో వెలుతుండగా మార్గ మధ్యంలోని ములకలచేరువు టిటిడి కల్యాణ మండపం వద్ద శనివారం వేకువ జామున నరసింహులు ప్రయాణిస్తున్న బైకును గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాదితుడిని స్థానికుల సాయంతో 108 సిబ్బంది సమాచారం ఇచ్చారు. గాయపడిన వ్యక్తిని చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి ప్రథమ చికిత్సలు అందించి, పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో, కుటుంబ సభ్యులు వెంటనే తిరుపతి రియాకు తీసుకెళ్లారు.

నాటు సారా వ్యాపారిపై పీడీ యాక్ట్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని ఐటిఐ సర్కిల్ వద్ద నివాసముంటున కొత్తపల్లి రఘురామిరెడ్డి నాటు సారా వ్యాపారం చేస్తూ సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని, అతనిపై పీడీ యాక్టు నమోదు చేశామని ఎస్పి అన్బురాజన్ పేర్కొన్నారు. మూడేళ్లుగా నాటుసారాను కొనుగోలు చేయడం, అక్రమ మద్యం విక్రయించడం, రవాణా చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడేవాడని తెలిపారు. 2020 నుంచి ఇప్పటి వరకు అతనిపై 6 కేసులు నమోదయ్యాయన్నారు. ఎస్ఇబి ఎఎస్పి పూజిత పర్యవేక్షణలో కలెక్టర్‌కు పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రతిపాదనలు పంపామని తెలిపారు. శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయని, దీంతో పోలీసులు నాటు సారా వ్యాపారస్థుడిని అరెస్టు చేసి పీడీ యాక్టు చట్టం నమోదు చేశామన్నారు.

'రాజోలి'పై నిర్లక్ష్యం

ముందుకు సాగని పెంపు పనులు
భూమిపూజకే పరిమితం
ఏళ్ల తరబడి రైతుల ఎదురుచూపులు
పట్టని అధికారులు, పాలకులు

ప్రజాశక్తి-చాపాడు

రాజోలి ఆనకట్ట పెంపుపై నిర్లక్ష్యం కొనసాగుతోంది. ఏళ్ళు గడుస్తున్నా నిర్మాణం ముందుకు సాగడం లేదు. జిల్లాలోని లక్షలాది మంది రైతుల గుండె సవ్వడి ప్రవాహమే కేసీ కెనాల్. ఈ ప్రాంత రైతుల కుటుంబాలకు బతుకు తెరువు కెసి కెనాల్. రైతుల పాలిట కల్పతరువు. జిల్లాలో లక్ష ఎక రాలకు పైగా సాగునీరు అందిస్తున్న ఒక పెద్ద ప్రాజెక్టురాజోలి ఆనకట్ట. కెసి కాలువ ద్వారా జిల్లాలోని రాజుపాలెం, దువ్వూరు ,ప్రొద్దుటూరు, చాపాడు, మైదుకూరు, ఖాజీపేట, వల్లూరు, చెన్నూరు, కడప మండలాల్లో 92 వేల ఎకరాలలో సాగు భూమి ఉంది. ప్రస్తుతం వరి, పసుపు, వేరుశనగ, పొద్దు తిరుగుడు, మినుము ఇతర పంటలను దేశానికి ఎగు మతి చేసే దిశగా కెసి కెనాల్ ప్రాంత రైతులు ఉన్నారు. కెనాల్‌కు ప్రతి ఏడాదీ నీరు వస్తుందా లేదా అని సందిగ్ధంలో రైతులు ఉంటున్నారు. ఈ సందిగ్ధం నుంచి రైతులు బయట పడే సమయం ఆసన్న మైందని 2019 డిసెంబర్ 23న ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. కెసి కెనాల్‌కు నీటి ఎద్దడి లేకుండా రాజోలి ఆనకట్ట సామర్థ్యం పెంపు నిర్ణయం చేసి భూమి పూజ చేశారు. భూమి పూజ చేసి ఇప్పటికీ మూడేళ్లు కావస్తుంది. నిర్మాణ పనులలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. డిసెంబర్ 2019, 23న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజోలి ఆనకట్టను 2.95 టిఎంసిల సామర్థ్యంతో సుమారుగా రూ. 800 కోట్లకు పైగా నిధులు వెచ్చించి నిర్మిం చేందుకు భూమిపూజ చేశారు. ఆ తర్వాత టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని కాలం వెలిబుచ్చుతూ వస్తున్నారు. రెండేళ్లు పూర్తి కావస్తున్నప్పటికీకి పురోగతి లేదని రైతులు పేర్కొంటున్నారు. వచ్చే ఏడాది వేసవిలోనైనా రాజోలి ఆనకట్ట సామర్థ్యం పెంపు పనులు ప్రారంభిస్తారా, లేదన్న సందిగ్ధాన్ని వ్యక్తం చేస్తు న్నారు. వర్షపు నీరు నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో కుందూ వరద నీరు పెన్నా గుండా సోమశిల ప్రాజెక్టులోకి ప్రతి ఏడాదీ లక్షల క్యూసెక్కుల నీరు తరలివెళ్తుంది. అధికారుల నివేదిక ప్రకారం ప్రతి ఏడాదీ 50 నుంచి 70 టిఎంసిల నీరు సోమశిలకు చేరుతుంది. రాజోలు ఆనకట్ట పెంపుదల చేస్తే ఈ నీటిని నిల్వ ఉంచి కెసి కెనాల్‌కు మళ్లించడం ద్వారా రైతులు పంటలు పండిం చుకునే అవకాశం ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి వచ్చే నీరు ఆల స్యమైనప్పటికీ సకాలంలో పంటలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఏర్పడుతుంది. వామపక్షాలు, రైతు సంఘాల నాయకులు అభ్యర్థన మేరకు 2008లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి రాజోలి ఆనకట్ట పునరుద్ధరణకు ఉత్తర్వులు విడుదల చేసి భూమి పూజ చేపట్టారు. ఆ తర్వాత జరిగిన పరిణా మాలతో 11 ఏళ్ల పాటు రాజోలి ఆనకట్ట గురించి ఏ ముఖ్యమంత్రి కూడా పట్టిం చుకోలేదు. 2019లో అధికారంలోకి రాగానే రాజోలి ఆనకట్ట ఎత్తును పెంపు దల చేస్తామని వై.ఎస్. జగన్ పాదయాత్రలో జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కాగానే రాజోలి ఆనకట్ట సమీపంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి పూజ చేపట్టారు. వై.ఎస్. హయాంలో రూ. 407 కోట్లుగా ఉన్న నిర్మాణ అంచనా చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 690 కోట్లకు పెంచి ప్రతిపాదనలు పంపారు. 2019లో రూ. 1357 కోట్లకు నిర్మాణ వ్యయం చేరుకుంది. తిరిగి రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో నిర్మాణ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉంది. 7390 ఎకరాల భూ సేకరణను చేపట్టాలి. రైతులకు ఎకరాకు రూ. 12 లక్షలు చెల్లిం చేందుకు చర్యలు చేపట్టారు. శ్రీశైలంలో నీటిమట్టం 854 అడుగులకు చేరినా కేసీ కాలువకు నీరు చేరే పరిస్థితి లేదు. నీరు విడుదల అయినప్పటికీ అవి ఎప్పటి వరకు వస్తాయనేది అధికారులకే తెలియని పరిస్థితి. ఒకవేళ విడుదల చేసినా సెప్టెంబర్ ,జనవరి మధ్యలో విడుదల చేస్తు న్నారు. అలా కాకుండా ఆగస్టు నుంచి ఏప్రిల్ చివరి వరకు విడుదల చేస్తే రెండు దఫాలుగా పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుంది. వరద నీరు వృథా కాకుండా ఉంటుంది. జిల్లాలో కెసి కాలువ కింద 92 వేల ఎకరాలలో ఖరీఫ్, రబీలలో రెండు సార్లు పంటలు పండించుకునే రైతులు సస్యశ్యా మలంగా ఉండా లంటే రాజోలి ఆనకట్ట ఎత్తు పెంపు వీలైనంత త్వరగా నిర్మిం చాల్సి ఉంది. లేనిపక్షంలో కెసి కాలువకు సకాలంలో నీరు రావడం ప్రశ్నార్థకంగా మారే అవకాశం లేకపోలేదు. గతంలో కేసీ కాలువకు నీటి విడుదల కోసం ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, నాయకులు ధర్నాలు చేసిన సందర్భాలు అనేకమున్నాయి. ప్రస్తుత వైసిపి అధికారంలోకి రాకముందు కడప నియో జకవర్గాల ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాజోలి ఆనకట్ట నిర్మాణం సాధనకు ప్రొద్దు టూరు నుంచి కడప కలెక్టరేట్ వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన సందర్భం ఉంది. అలాగే మైదు కూరులో వామపక్షాలు, రైతు సంఘం నాయకులు ఆధ్వ ర్యంలో అనేక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించారు. రాజోలి ఆనకట్టకు నిర్మాణ సాధన సమితి పేరుతో పలు నిరసన కార్యక్రమాలు జరిగాయి. మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామి రెడ్డి 2019 ఎన్నికలకు ముందు రాజోలి ఆనకట్టను నిర్మిస్తామని హామీ ఇచ్చి ప్రజల్లోకి వెళ్లారు. రాబోయే ఏడాదిన్నర లో రాజోలి ఆనకట్టను నిర్మించి ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉంది.

కెసి నీటి విడుదలపై స్పష్టత లేదు..

ప్రతి సంవత్సరమూ కెసి కెనాల్ కాలువ నీటిని ఎప్పుడు విడుదల చేస్తారు. తిరిగి ఎప్పుడు నిలుపుదల చేస్తారో స్పష్టమైన హామీ లేదు. రాజోలి ఆనకట్టను ఎత్తు పెంపుదల చేస్తే సకాలంలో నీటిని విడుదల చేసి ఏప్రిల్ వరకు నీటిని ఇచ్చే అవకాశం ఉంటుంది. దీంతో రెండు పంటలు సాగు చేసుకోవచ్చు. ప్రతి ఏడాదీ ఆగస్టులో నీటి విడుదల కోసం ఎదురు చూపలు తప్పడం లేదు.

- విశ్వం, రైతు, చాపాడు.

ఆనకట్ట ఎత్తు పెంపు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి..

రాజోలి ఆనకట్ట ఎత్తు పెంపుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి మూడు సంవత్సరాలైంది. ఇప్పటికైనా కాలయాపన చేపట్టకుండా త్వరగా నిర్మాణ పనులు చేపట్టాలి. కెసి కాలువ ఎప్పుడు నీరు విడుదల చేస్తారో వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. పాలకుల నిర్లక్ష్యం వల్లనే ఈనాటికీ ఎత్తును పెంచలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలి.లేనిపక్షంలో రైతుల మద్దతుతో ఆందోళనలు చేపడతాం.

- దస్తగిరి రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి.

బిసి భవనం ఏర్పాటు చారిత్రాత్మక ఘట్టం

ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

బహిరంగ సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, ర్యాలీ నిర్వహిస్తున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్ట మొదటి సారి కడపలో బిసి భవనాన్ని ఏర్పాటు చేయడం చారిత్రాత్మక ఘట్టమని ఇక బిసిలకు మంచి రోజులొచ్చినట్లే అని ఉపముఖ్యమంత్రి ఎస్.బి .అంజాద్ బాషా పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని పాత రిమ్స్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బిసి భవన్ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్ బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కడప నగర మేయర్, వైసిపి జిల్లా అధ్యక్షులు కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీం ద్రనాథ్ రెడ్డి, జేసీ సాయి కాంత్ వర్మ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి బిసి భవన నిర్మాణానికి కడపలో 20 సెంట్ల భూమి కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ధన్య వాదాలు తెలుపుకుంటున్నామన్నారు. బీసీలపై తన కున్న అభిమానం, మక్కువను చాటుకుంటూ, వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ బీసీ భవన్ నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుంచి రూ.5.65 కోట్లను విడుదల చేయించిన ఎంపీలు వైఎస్ అవినాష్ రెడ్డి, పరిమాళ్ నత్వాని కి ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల నాటి జిల్లా బీసీ నేతల కల నేటికి సాకారమైందని సంతోసాన్ని వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో బిసి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం శుభపరిణామన్నారు. కడప నడిబొడ్డున 20 సెంట్లను కేటాయించి బిసిలకు ఇబ్బంది లేకుండా భూమిని కేటాయించిన ముఖ్యమంత్రి, బీసీల పక్షపాతి జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. సురేష్ బాబు మాట్లాడుతూ బిసి లంటే బ్యాక్ వర్డ్ కాదని, బ్యాక్ బోన్ లాంటి వారు అజీ గుర్తించిన మన జగనన్న ప్రభుత్వానికి ప్రతి బీసీ వర్గ నేత, నాయకుడు, ప్రజలు ధన్యవాదాలు తెలుపుకునే శుభ సమయం అన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు, జిల్లా, నగర అనుబంధ విభాగ అధ్యక్షులు, బిసి సంక్షేమ సంఘం నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, బీసీ డైరెక్టర్లు ,ఆర్డీవో ధర్మాచంద్రా రెడ్డి, తహశీల్దార్, ఆర్ అండ్ బి అధికారులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకే దాడులు

ప్రజాశక్తి - కడప

సమావేశంలో మాట్లాడుతున్న వికాస్ హరికృష్ణ

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే వైసీపీ రౌడీలు దాడులకు పాల్పడుతున్నారని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ పేర్కొన్నారు. దాడులకు ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాచర్లలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించే టిడిపి నేతలపై దాడి, వాహనాలు, ఆస్తుల ధ్వంసానికి ప్రభుత్వమే కారణం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇదేం ఖర్మ కార్యక్రమం తో ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించా యనేందుకు మాచర్ల దుర్ఘటనే నిదర్శనం అని అన్నారు. జిల్లా ఎస్పి రాజకీయ కోణంలో జరిగిన దాడిని ఫ్యాక్షన్ గొడవలుగా చిత్రీకరించడం దారుణం అని పేర్కొన్నారు. టిడిపి శ్రేణులపై దాడి చేసి తిరిగి వారే దాడి చేసుకున్నారని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణరెడ్డి వ్యాఖ్యణించడం సిగ్గుచేటు అన్నారు. మాచర్ల ఘటనకు హోమ్ మంత్రి డీజీపీ బాధ్యత వహించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ మీడియా కో- ఆర్డినేటర్ జనార్ధన్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్డెయ్య యాదవ్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి నభీకోట శ్రీనివాసులు, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మసాపేట శివ, యాదవ్ సాధికార కమిటీ అధ్యక్షుడు సుబ్బారాయుడు యాదవ్, ఎస్సీ సెల్ నగర కార్యదర్శి నవీన్, 22వ డివిజన్ ఇన్‌ఛార్జి సప్తగిరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

కథా శిక్షణ భావి కథకులకు మార్గదర్శనం

ప్రజాశక్తి -కడప అర్బన్

కథా శిక్షణ ఎందరో భావి కథకులకు మార్గదర్శనం చేయగలదని కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి అన్నారు. కవి సమ్మేళనం సాహిత్య వేదిక సహకారంతో యువ కథకులు వేంపల్లె షరీఫ్, కొత్తపల్లి సురేష్ ఆధ్వర్యంలో శనివారం నగరం ఇంజినీర్స్ ఇన్స్టి ట్యూట్‌లో రాయలసీమ కథా కార్యశాలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. భవిష్యత్తులో ఉత్తమ రచయితలు తయారయ్యేందుకు ఎంతో ఉప యోగపడగలదన్నారు. కథ బాగా రావడం కోసం తాను ఒక కథను 40 సార్లు తిరగి రాశానని చెప్పారు. కథ చాలాకాలం పాటు గుర్తిండిపోయేలా రాయా లన్నారు. సభాధ్యక్షులు, సీనియర్ కథకులు షేక్. హుసేన్ సత్యాగ్ని తన మాట్లాడుతూ నాలుగు తరాలు గుర్తిండిపోయేలా కథలు రాయాలని సూచించారు. ప్రతి పాత్రకు ప్రాధాన్యం ఉండేలా వీలైనన్ని తక్కువ పాత్రలతో కథ సృష్టిం చాలన్నారు. విశిష్ట అతిథులు, ప్రముఖ కథకులు బండి నారాయణస్వామి మాట్లాడుతూ శిక్షణకు హాజరైన వారికి కథా రచనలో గల సందేహాలను సమా ధానాలు ఇస్తామన్నారు. మంచి కథకులుగా తయారు కావడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడగలదన్నారు. డాక్టర్ శాంతి నారా యణ మాట్లాడుతూ భావి కథకులు నాలుగు తరాల రచయితల కథలను అధ్య యనం చేయాల్సి ఉందని, వస్తున్న మార్పులను గమనించాలని సూచి ంచారు. శిక్షణకు కృషిచేసిన వేంపల్లె షరీఫ్, కొత్తపల్లి సురేష్ అభినం దనీయులన్నారు. శిక్షణలోని కొందరైనా మంచి కథకులు కాగలరన్న విశ్వాసం వ్యక్తం చేశారు. రచయిత హరి కిషన్ మాట్లాడుతూ తనతోపాటు నేటి ప్రముఖ కథకుల్లో పలువురు ఇలాంటి కార్యశాలల్లో పాల్గొన్నామన్నారు.

6వ రోజు ఎన్‌సిసి శిక్షణ

కడప: స్థానిక తెలుగుగంగ కాలనీలో నిర్వహిస్తున్న ఎన్‌సిసి శిక్షణ కార్యక్రమం శనివారం 6వ రోజుకు చేరుకుంది. శ్వాసకోశ పునరుజ్జీవనంపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ విభోర్ గుప్తా, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య, క్యాడెట్లు పాల్గొన్నారు.

డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలు

కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయం జర్నలిజం, లలిత కళల విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 21, 22, 23 తేదీల్లో నేరుగా ప్రవేశాల కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రవేశాల సంచాలకులు ఆచార్య కంకణాల గంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిజం శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ పబ్లిక్ రిలేషన్ (పీజీడీపీఆర్), పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ తెలుగు జర్నలిజం (పీజీడీటీజే), ఫైన్ ఆర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ థియేటర్ ఆర్ట్స్ కోర్సులకు ప్రవేశాల కౌన్సెలింగ్ ఉంటుందని పేర్కొన్నారు.

బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులుగా మూలమల్లికార్జున రెడ్డి

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులుగా ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు వి సి ఆచార్య మునగల సూర్య కళావతి, రిజిస్టర్ ఆచార్య విజయ రాఘవ ప్రసాద్ శనివారం నియామక పత్రాన్ని మూల మల్లికార్జున రెడ్డికి అందజేశారు. సి పి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహణ కోసం బాధ్యులను నియమిస్తూ వచ్చారు. తాజాగా బాధ్యుల స్థానాన్ని స్థాయిపెంచుతూ సంచాలకులుగా మార్చుతూ ఉత్త ర్వులు జారీ చేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని మరింత పరిపుష్టం చేస్తానని మల్లికార్జునరెడ్డి స్పష్టం చేశారు.

నియామక పత్రం అందజేస్తున్న విసి సూర్య కళావతి

రేపు ఎల్ఐసి పెన్షనర్ల ధర్నా

కడప అర్బన్ : ఎల్ఐసి పెన్షనర్ల కుటుంబ పింఛను 30 శాతం పెంపు, ఇతర సదుపాయాల మెరుగుదల కోసం కడప ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఎదుట ఈనెల 19న నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని అఖిల భారత బీమా పెన్షనర్ల సంఘం (ఎఐఐపిఎ) డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సుధీకర్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పెన్షనర్లు భారీ ఎత్తున పాల్గొని తెలిపారు.

ఎంపీని కలిసిన 'అల్ షిఫా' నిర్వాహకులు

కడప అర్బన్ : పాతరిమ్స్ ఆవరణంలో బీసీ భవనం భూమి పూజకు హాజరైన కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డిని, డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, కమలాపురం ఎంఎల్ఎ రవీంద్రనాధరెడ్డి, మేయర్ సురేష్‌బాబును ఆల్‌షిఫా పునరావాస కేంద్రం యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. శిక్షణ తీసుకుంటున్న పిల్లలను ఎంపీ ఆశీర్వదించారు. పిల్లలకు అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అల్ ఫిఫా వ్యవస్థాపకులు ఎస్. మొహమ్మద్ రఫీ, పద్మజా, ప్రత్యేక ఉపాధ్యాయులు భారతి, సునీత, ప్రత్యేక పిల్లలు పాల్గొన్నారు.

వ్య.కా.స. జిల్లా అధ్యక్షులుగా మల్లికార్జున

కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా మల్లికార్జునను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘ జిల్లా కార్యదర్శి సి. సుబ్ర హ్మణ్యం పేర్కొన్నారు. శనివారం ఎస్టీయు జిల్లా కార్యాలయంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవుల శేఖర్ సమక్షంలో జిల్లా అధ్యక్షుని ఎన్నుకున్నారు.

రిపబ్లిక్ డే క్యాంపునకు వందన ఎంపిక

కడప అర్బన్ : జనవరి 26 న ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర వేడుకలకు ఎన్ఎస్- ఎస్ వాలంటీర్ వందన ఎంపికయ్యారు. శనివారం ఆమెను యోగి వేమన విశ్వవి ద్యాలయం వి సి ఆచార్య మునగల సూర్య కళావతి ప్రశంసించారు. క్యాంపులో అత్యున్నత పనితీరును కనపరచాలని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు. నగరం లోని ఎస్‌కెఆర్ అండ్ ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీరు వందన, పిఒలుడాక్టర్ విజయలక్ష్మీ, డాక్టర్ సచిదేవి, వైవీయూ ఎన్.ఎస్.ఎస్. సమన్వయకర్త ఆచార్య ఎ.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వైవీయూ వీసీని కలిశారు.

పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత

కడప అర్బన్ : బ్యాగు పోగొట్టుకున్న మహిళకు పోలీసులు తిరిగి అప్పగించారు. వివరాలు.. రాయచోటి కాటి మానుకుంటకి చెందిన షేక్. అస్మా అనే శనివారం మహిళ శుభకార్యానికి వచ్చి తిరిగి రాయచోటి వెళ్లేందుకు చిలకల బావి వద్ద ఆటోలో పాత బస్టాండ్ వద్ద దిగి హ్యాండ్, లాగేజ్ బ్యాగ్‌ను ఆటోలో మర్చి పో యింది. వెంటనే కడప వన్ టౌన్ సిఐ ఎన్.వి. నాగరాజుకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఐడి పార్టీ సిబ్బంది ఖాదర్ హు స్సేన్, కిరణ్‌ను సిఐ అప్రమత్తం చేశారు. పాత బస్టాండ్ సమీపంలోని సిసి కెమెరాల ఫుటేజీని కమాండ్ కంట్రోల్ సెంటర్ వీడియో వాల్‌లో పోలీసులు పరిశీలించారు. కేవలం 30 నిమిషాల్లో ఆటోను గుర్తించి బాధితురాలికి హ్యాండ్ బ్యాగ్‌ను అప్పగించారు. తాను పోగొట్టుకున్న బంగారు, వెండి హ్యాండ్ బ్యాగ్ ను ఎంతో శ్రమించి తనకు అప్పగించిన పోలీసు శాఖ కు మహిళ కృతజ్ఞతలు తెలి పారు. తక్షణమే స్పందించి పోగొట్టుకున్న మహిళకు రూ 1.62 లక్షల విలువైన 30 గ్రాముల బంగారం, రూ. 1000 నగదు, 15 గ్రాముల వెండిని అందజేశారు.

బీభత్సం

ప్రజా'దృష్టి'

జిల్లాలో ప్రకృతి బీభత్సం సృష్టించింది. ఈ నెల తొమ్మిది నుంచి 12వ తేదీ వరకు బంగాఖాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుపాన్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఫలితంగా జిల్లాలోని 26 మండలాల్లోని 46,585 ఎకరాలపై తుపాన్ ప్రభావం చూపించింది. అత్యధికంగా 23 మండలాల్లోని 158 గ్రామాల్లో 30,752 ఎకరాల్లో పంటలు నేలకొరిగాయి. అత్యధికంగా 22,920 ఎకరాల్లో బుడ్డశనగ, 3,628 ఎకరాల్లో వరి, 2,078 ఎకరాల్లో మినుములు, 2,34 ఎకరాల్లో మొక్కజొన్న, 1419 ఎకరాల్లో జొన్న, 37 ఎకరాల్లో చామంతి, 165 ఎకరాల్లో వేరుశనగ, 90 ఎకరాల్లో పొద్దుతిరుగుడు, 144.5 ఎక రాల్లో గ్రీన్‌గ్రామ్ సహా కందులు, కొపియా కలిపి ఐదు ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. జిల్లా రైతాంగానికి సుమారు రూ.15 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. మూడేళ్లుగా డిసెంబర్‌లో వరుసగా ప్రకృతి విలయం కారణంగా రైతాంగం నష్టపోతున్న సంగతి తెలిసిందే. జిల్లాలో ఇష్టా రాజ్యంగా అడవులను నరికివేయడం, చెరువుల పూడ్చివేత, మట్టిమాఫియా చెలరేగిపోవడం వంటి ఘటనలు కారణంగా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటి ల్లుతున్న సంగతి తెలిసిందే. జిల్లాలో 480 ఎకరాల్లో ఉద్యాన తోటలు కూలి పోవడం తెలిసిందే. అన్నమయ్య జిల్లాలో 2,050 ఎకరాల వరకు నష్టం వాటిల్లింది. తుపాన్ కారణంగా ఒంటిమిట్ట మండలం దర్జిపల్లిలో ఇంటి రేకులు కూలిన ఘటనలో పద్మావతి అనే మహిళ, సాలాబాద్ పంచాయతీ గ్రామంలో ఇద్దరు చిన్నారులు మృత్యుగుంటలో పడి మృతి చెందడం విషాదాంతంగా మారింది. రెండేళ్ల కిందట జవాద్ తుపాన్ కారణంగా అన్నమయ్య రిజర్వాయర్ మట్టికట్ట తెగిన ఘటన మరవక ముందే మరోసారి ముగ్గురు మృత్యు వాతపడ్డారు. భవిష్యత్‌లో ఇటువంటి తప్పిదాలకు అవకాశం లేకుండా చూసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు. ఇటీవల తాడేపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన నిర్వహించి వైసిపి ఎమ్మెల్యేలు, జిల్లా, నియోజకవర్గ ఇన్‌ఛార్జిల సమీక్షా సమావేశంలో కడప జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే, అన్నమయ్య జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు వెనుకబడినట్లు వార్తలు రావడం తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వచ్చే మార్చి నాటికి గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమ నిర్వహణ, ప్రజల్లో ఆదరణ లేని నాయకులకు టికెట్లు ఇచ్చేది లేదని పలుమార్లు ఉద్ఘాటించిన నేపథ్యంలో అప్ర మత్తం కావాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో ముగ్గురికి టికెట్లు లభించే అవకా శాలు రోజురోజుకూ కొడిగడుతున్నట్లు తెలుస్తోంది. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి గడపగడపకూ మనప్రభుత్వం అనే కార్యక్రమ నిర్వహణలో రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలవడం గమనార్హం.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పశుగణాభివృద్ధి చైర్మన్‌గా మాధవరెడ్డి

అట్లూరు : పశుగణాభివృద్ధి చైర్మన్‌గా మాద వరెడ్డి నియమితులయ్యారు. మండల వైసిపి నాయకులు రెండా శివారెడ్డికి కుమారుడైన మాధవరెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఎంపిక కావడంపై ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా శనివారం ఆయన ఎంపీ అవినాష్‌రెడ్డిని కలిసి కృతజ్ఞ తలు తెలియజేశారు. తనకు పదవీ రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ అవినాష్‌రెడ్డికి, ఎంఎల్ఎ డాక్టర్ సుధాకు, ఎంఎల్‌సి గోవిందరెడ్డికి, ఎంఎల్ఎలకు, ఎంఎల్‌సిలకు, కడప మేయర్ సురేష్‌బాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

మాధవరెడ్డిని అభినందిస్తున్న ఎంపీ

విద్యార్థులకు క్విజ్ పోటీలు

కడప అర్బన్ : తపాలా శాఖ కార్యాలయంలో శనివారం విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వ హించారు. గెలుపొందిన విద్యార్థులకు కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ గౌస్ ఆజాం బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిలాటెలీ అనేది పోస్టల్ స్టాంపుల సేకరణ అన్నారు. స్టాంపులు, ఇతర సంబంధిత ఫిలాటెలిక్ ఉత్పత్తులపై సేకరణ, పరిశోధన కార్యకలాపాలను కలిగి ఉంటుందని తెలి పారు. స్టాంపుల సేకరణ, అభిరుచి విద్యాపరమైన ప్రయోజనాలను కలిగి ఉం టుంద ని చెప్పారు. సమాచారాన్ని సేకరించే ప్రక్రియలో మానవ మెదడు చురుకుగా పని చేయడం ద్వారా జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి. రామశంకర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వీరశేఖర్‌రెడ్డి, పిఎల్ఐ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పఠాన్ మునాఫ్,సిబ్బంది పాల్గొన్నారు.

327 ట్యాబ్‌లు మంజూరు

చెన్నూరు : ఎనిమిదో తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పంపిణీ చేయడానికి మండలానికి 327 ట్యాబ్‌లు మంజూరైనట్లు మండల అభివృద్ధి అధికారి జాన్ వెస్లీ తెలిపారు. మండలంలోని ఐదు జడ్‌పి హైస్కూళ్లు, ఐదు యుపి స్కూళ్లకు మంజూరయ్యాయని పేర్కొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

చెన్నూరు : చెన్నూరు - కొత్త రోడ్డు నుంచి రూ.98 లక్షలతో డ్రెయినేజీ, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ప్రజల సహకరించాలని చెన్నూరు సర్పంచ్ వెంకటసుబ్బయ్య కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లా డుతూ డ్రెయినేజీ, సిమెంట్ రోడ్డు పనులు పంచాయతీకి మంజూరయ్యాయని తెలి పారు. రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ, తాగునీటి పైప్‌లైను ఏర్పాటు చేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో వార్డు సభ్యులు కల్లూరు ఓబుల్ రెడ్డి, గుమ్మల రామకృష్ణారెడ్డి, సోమ, పార్వతి, టిఎన్ మహేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్ద పిటి జయభారత్ రెడ్డి, కిరణ్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

ఆరోపణలు ఉన్న వారిని తీసుకోవద్దు

కడప అర్బన్ : రాష్ట్ర వ్యాప్తంగా 9507 స్టాఫ్‌నర్సుల పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని, డిప్యూటేషన్ తీసుకున్న వారిలో ఆరోపణలున్నవారిని తీసుకోవద్దని, తీసుకుని ఉంటే తొలగించాలని యూనియన్ నాయకులు మేసాప్రసాద్, వెంగల్‌రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 4లో ఉన్న ఆర్‌డి పరిధిలో వీటిని భర్తీ చేస్తారని, పని ఒత్తిడి కారణంగా డిప్యూటేషన్‌పై తీసుకున్న వారిలో ఆరోపణలో ఉన్న వారిని తీసుకోవద్దని తెలిపారు.

విరమణ వయసు పెంపు పట్ల హర్షం

కడప అర్బన్: గ్రంథాలయ ఉద్యోగులు విరమణ వయస్సు పెంపు పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి ఒక సంయుక్త ప్రకటనలో హర్షం తెలిపారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలి పారు. గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు అందరికీ విరమణ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని పేర్కొన్నారు. ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవడానికి విద్యాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీచేశారని తెలిపారు.

20న వైవీయూలో స్పాట్ అడ్మిషన్లు

కడప అర్బన్ : యోగివేమన విశ్వవిద్యాలయంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి గల అభ్యర్థులకు ఈనెల 20న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు వైవీయూ ప్రవేశాల సంచాలకులు ఆచార్య కంకణాల గంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలు, నిర్ణీత ఫీజుతో విశ్వవిద్యాలయ లోని ఏపీజే అబ్దుల్ కలాం ప్రాంగణంలో ఉన్న ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో హాజరుకావాలని పేర్కొన్నారు. ఎంబిఎ విద్యార్థులకు సంవత్సరానికి రూ.10వేలు, ఎంసిఏ విద్యార్థులకు రూ.12,500 పాటు, ధరఖాస్తు, ప్రాసెసింగ్ ఫీజు రూ.1200 చెల్లించి ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. ఐసెట్-2022 రాసి అర్హత సాధించిన వారు మాత్రమే ప్రవేశాలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

కడప అర్బన్ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీలు నిర్వహించి భర్తీ చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, ఆపస్ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర భాషోపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండ య్య శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 50 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నట్లు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పార్లమెంటులో చెప్పారని తెలిపారు. ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు ఆటంకం కలగకుండా చూడాలని పేర్కొన్నారు. ఉపాధ్యా యుల పోస్టులు భర్తీ కాకపోవడం వల్ల చాలీచాలని ఉపాధ్యాయులతో విద్యాభివృద్ధి కుంటుబడుతోందని తెలిపారు. ఉపాధ్యాయులను సర్దుబాట్లు, మ్యాపింగ్ పేరిట ఇబ్బంది పెట్టడం కంటే ఖాళీలను భర్తీ చేస్తే ఉపయోగపంగా ఉంటుందని పేర్కొన్నారు.

బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

కడప అర్బన్ : ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని ఏపిటీఎఫ్ నాయకులు కోరారు. శనివారం డీఈవో దేవరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ టీచర్ల బదిలీలలో ప్రత్యేక కేటగిరీ కింద వైద్య కారణాలతో దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల వైద్య సంబంధిత పత్రాలను సమగ్రంగా దర్యాప్తు జరిపించాలని కోరారు. ప్రత్యేక పాయింట్ల కేటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న స్పౌజ్ ఉపాధ్యాయులు ఎనిమిది సంవత్స రాలలో వినియోగించుకున్నది లేనది సమగ్రంగా పరిశీలించాలని సంబం ధిత ఎంఇఒలకు,ఉప విద్యాశాఖ అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి డిఇఒ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు డిఇఒ ఏపిటీఎఫ్ నాయకులకు తెలిపారు.

సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

పైప్‌లైన్ పనులు చేయిస్తున్న సర్పంచ్

సమస్యలు పరి ష్కరించడమే తన లక్ష్యమని సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. మేజర్ పం చాయతీలో మూడు రోజుల నుంచి మెయిన్ పైప్ లైన్ పగిలిపోవడంతో ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ఆయన ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేయడంతోపాటు, పైప్‌లైన్లను మరమ్మతులు చేయిస్తున్నారు. సీనప్ప బావి వీధి వద్ద నుంచి ఉన్న పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేస్తున్నారు. దీంతో ఆయనను పలువురు అభినందించారు.

రక్తదాతకు పండ్లు, జ్యూస్ అందిస్తున్న గంగాధర్‌రెడ్డి, నిర్వాహకులు

రక్తదానానికి యువత ముందుకు రావాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలం పరిధిలోని కె.బుడ్డాయిపల్లె గ్రామంలో క్రిస్మస్ మాసం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయుట వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ దాసరి నవీన్, భోగాపార్వతమ్మ చైర్మన్ ఎం.వెంకట్‌రెడ్డి, రక్తదాన శిబిరం నిర్వాహకులు కానం డేవిడ్, సర్పంచు యన్నం రాణమ్మ, ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విజయ నరసింహ, విజయరాజు, శ్రీధర్, టి.అనిల్, డి.రవి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు కవి ఓబులేసుకు ఆహ్వానం

ప్రజాశక్తి - చాపాడు

ఈనెల 23, 24న విజయవాడలో నిర్వహించనున్న 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు ప్రతినిధిగా కవి పెరుగు ఓబులేసుకు ఆహ్వానం అందింది. ఆ మేరకు ఆయన శనివారం పేర్కొన్నారు. ఇందులో తెలుగు భాషా పరిరక్షణకు చేయవలసిన కృషి, కార్యక్రమాల గురించి నిర్ణయాలు చేస్తారని ఆయన తెలిపారు. ఇందులో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ తెలుగు సాహిత్య వేదిక సంస్థలు, విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు .ఈ సభలకు ప్రతినిధిగా వెళ్లి తెలుగు అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖ జాతీయవాద కవి, రచయిత ఓబులేస్ స్వగ్రామం గుంత చియ్యపాడు.

పెద్దగురువలూరు ఇంజినీరింగ్ అసిస్టెంట్ సస్పెన్షన్

ప్రజాశక్తి - చాపాడు

మండలపరిధిలోని పెద్దగురువలూరు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ మధు గోపాల్ విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని కలెక్టర్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పెద్ద గురువలూరు గ్రామంలో ప్రభుత్వ విధులకు సంబంధించి అధికారులకు సహకరించడంలేదని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది సస్పెండ్ ఉత్తర్వులు అందజేశారు.

'నారాయణ'లో వంటల తయారీ ప్రదర్శన

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక నారాయణ పాఠశాలలో శనివారం మాస్టర్ చెఫ్ అనే కార్యక్రమాన్ని నారాయణ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎజిఎం చెన్నకేశవరాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం చెన్నకేశవ రాజు, ప్రిన్సిపల్ ఎల్.సునీతారెడ్డి మాట్లాడుతూ చిన్నప్పటి నుండి సంప్రదాయ వంటకాల గురించి తెలుసుకుని, వాటిని అలవాటుగా చేసుకోవడం ఆరోగ్యానికి ఎంతో అవసరమని వివరించారు. తల్లిదండ్రులు కూడా పిల్లకు ఎలాంటి ఆహారపు అలవాట్లు నేర్పాలో వివరించారు. చేసిన వంటకాలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిఎం వెంకట్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్వానం.. పంట పొలాల రోడ్డు

గుంతలతో దర్శనమిస్తున్న పొలాల దారి

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని జడ్జిగారి కోట్టాలు వద్ద నుండి పంట పొలాలకు వెళ్లే రహదారి చాలా అధ్వాన్నంగా తయారైంది. సిద్ధారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఉన్న ఈ రోడ్డు దాదాపు 350 ఎకరాల సాగు భూములకు రైతులు వెళుతుంటారు. ఈ దారి పూర్తిగా గుంతల మ యంగా మారడంతో రైతు లకు ఇబ్బందికరంగా మా రింది. జొన్న, వేరుశనగ, వరి, మినుము వంటి పంటలు సాగు చేస్తు న్నారు. ట్రాక్టర్, ఎద్దుల బండి ఈ మార్గాన వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. ఎరువులు, పంటల దిగుబడులను తరలించేందుకు రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వానాకాలంలో ఈ దారి మరింత అధ్వాన్నంగా తయారైనది. చాపాడు, దువ్వూరు మండలాల సరిహద్దుల్లో ఉండడంతో ఈ దారిని రెండు మండలాల అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రైతులకు ఉపయోగపడే ఈ రహదారిని బాగు చేయాలని కోరుతున్నారు. రోడ్డు ఏర్పాటు చేస్తే సిద్ధారెడ్డిపల్లి, మొర్రాయపల్లె గ్రామ పంచాయతీ రైతులతోపాటు దువ్వూరు మండలంలోని రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

సేవ చేయడం వరం

ప్రజాశక్తి-కడప అర్బన్

సేవ చేయడం దేవుడిచ్చిన వరమని సిఎస్ఐ రాయల సీమ డయాసిస్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ సి.ముత్తయ్య బాబు అన్నారు. శనివారం నగరంలోని సియోన్‌పురంలో వున్న షాలోమ్ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్తయ్య బాబు మాట్లాడుతూ దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడు కనుక తన కుమారుడైన యేసు క్రీస్తును లోకానికి పంపాడు చెప్పారు. మనుష్యకుమారుడు పరిచర్య చేయడానికి రాలేదని తన ప్రాణాలను ప్రజల కోసం ఇవ్వడానికి వచ్చాడని పేర్కొన్నారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకుడు పి.షాలోమ్ దాసు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం ఉచిత బైబిలు, కరపత్రాలు పంపిణీ, స్కూల్ పిల్లలు, యవ్వనస్తులకు బైబిలు తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. బైబిలు బుక్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం, చలివేంద్రాలు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. చర్చిలు, పాస్టర్ల అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం, స్వయం ఉపాధి శిక్షణ తరగతులు, సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ కల్పిస్తున్నామని తెలిపారు. వయోజన విద్య, నిర్లక్ష రాస్యత నిర్మూలనకు కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో బిషప్ కె.దానం, బిషప్ కె.శ్యామూల్ బాబు, పాస్టర్లు విజయ భాస్కర్, విజయ శేఖర్, డేనియల్ పాల్గొన్నారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - కడప

దేశంలో ఎక్కడ లేని విధంగా వైసిపి ప్రభుత్వంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. నగరంలో ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కుటుంబాన్నీ పలకరించారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్ధిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. కార్యక్రమంలో ఉ 30 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, మార్కెట్ యార్డు కమిటీ వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా, వేణుగోపాల్, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, సుబాన్ బాషా, ఎన్ఆర్ఐ తోట కృష్ణ పాల్గొన్నారు.

ముత్తుకూరు రోడ్లపై మురుగు

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండలం ముత్తుకూరు గ్రామంలో రోడ్లు, మురుగు కాలువల సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. మురుగునీరు రోడ్లపైనే పారుతోంది. ఆ ప్రాంత ప్రజలు ఆ మురుగులోనే నడవాల్సివస్తోంది. ముత్తుకూరు గ్రామంలోని అయా ప్రాంతాల్లో డ్రెయినేజి సౌకర్యం సక్రమంగా లేక వర్షపు నీరు కూడా రోడ్లపైనే వచ్చి చేరుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దుర్వాసన భరించేలేకున్నామని వాపోతున్నారు. దోమలు విపరీతంగా పెరిగి పోవడంతో పలు రోగాలకు గురవుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా మురికి నీటి నిల్వలపై దృష్టి పెట్టకపోవడంతో ఆయా ప్రాంతాల్లో మురుగు నదిలా పారుతోందని ఆవేదన చెందుతున్నారు. అంతేకాక రోడ్లు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయని తెలిపారు. గతంలో ముత్తుకూరుప్రజలు మలేరియా, డయేరియా, డెంగీ వంటి వ్యాధులబారిన అధికంగా పడిన సందర్భాలున్నాయి. ఈ సమస్య తమను ఎప్పుడు వదిలిపోతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం మురికి నీటిలోనే నడవాల్సిన వస్తోందని పేర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి రోజూ మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నా ఏ ఒక్కరూ స్పందించడంలేదని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ముత్తుకూరులో పారిశుధ్యం పడకేసింది. గ్రామ ప్రధాన రహదారిలో కూడా అపరిశుభ్రత తాండవిస్తోంది. నివాసాల మధ్య మురికి నీరు ప్రవహిస్తుడడంతో వ్యాధుల బారిన పడతామోనని ప్రజలు భయాందోళనలో ఉన్నారు. రోడ్డు, డ్రయినేజి పనులు చేపట్టి మురుగు, వర్షపు నీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని ముత్తుకూరు ప్రజలు అధికారులను వేడుకొంటున్నారు.

ముగురునీటితో అవస్థలు పడుతున్న ప్రజలు

నాణ్యతతో పనులు పూర్తి చేయాలి : ఎంపీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఈ నెల 24న పులివెందులలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్న వాటికి సంబంధించిన పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సూచించారు. పులివెందులలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్‌టిసి బస్టాండ్, వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్, సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ పనులను శనివారం ఎంపీ పరి శీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోడల్ టౌన్‌లో జరుగుతున్న పనులను పరి శీలించామని, అన్ని పనులు బాగా జరుగు తున్నాయని తెలిపారు. జరుగుతున్న పనులను ప్రతిరోజూ అధికారులు పరిశీలిస్తూ ఉండాలని పేర్కొన్నారు. పాడా ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, పురపాలక చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్లు వైయస్ మనోహర్‌రెడ్డి, ఎస్. హఫీజుల్లా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగా ధర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రిపల్లి కంచర్ల సర్వోత్తమ్‌రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, కిషోర్, మునిసిపల్ కమిషనర్ వివి నరసిం హరెడ్డి, ఎఎస్ స్వామి పాల్గొన్నారు.

బస్టాండ్ పనులను పరిశీలిస్తున్న ఎంపీ

సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - మైలవరం

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లింగాపురంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, వై శివభాస్కర్ రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రామాంజనేయ యాదవ్, బా కొండయ్య, అధికారులు పాల్గొన్నారు.

అన్ని విధాలా ఆదుకుంటాం

కొండాపురం : మండలంలో పాత కొండాపురం వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన రంగనాథ్ మృతదేహానికి శనివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. వెంటనే ఆ కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. స్థానికులు రోడ్డు ప్రమాదానికిగల కారణాలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. భారీ వాహనాలు సైతం జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అతి వేగంగా వెళుతున్నాయన్నారు. గ్రామాల వద్ద రహదారిపై స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారుల శాఖకు, పోలీసు శాఖకు సూచించారు. ఎమ్మెల్యే వెంట అనంతపురం పెద్దిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, గండ్లూరు బాలనాగిరెడ్డి, పాత కొండాపురం బుజ్జి ఉన్నారు. సిఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై అపోహలొద్దు : ఆర్‌డిఒ

అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ నిర్మాణాల్లో ఎవరు కూడా అపోహలు పెట్టుకోవద్దని ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ వివి నరసింహరెడ్డి, తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి శనివారం జగనన్న హౌసింగ్ కాలనీలో లబ్ధిదారులతో కలిసి ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న హౌసింగ్ కాలనీలో ఇంటిని మం జూరు చేస్తామన్నారు. ఇంటి నిర్మాణపనుల పురోగతిని అక్కడ ఉన్న సచి వాలయ సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో డిఇ బాలగంగన్న, ఎఇ సంజీవరాయుడు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని కలమల్ల గ్రామంలోని జగనన్న హౌసింగ్ లే అవుట్‌ను శనివారం స్టేట్ హౌసింగ్ కార్పొ రేషన్ డైరెక్టర్ వైవి డేవిడ్, తహశీల్దార్ నాగేశ్వరరావు, హౌసింగ్ డిఇ విజయబాబు, రూరల్ హౌసింగ్ ఎఇ నాగ జ్యోతి సంద ర్శించారు. బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వారి సమస్యలను లబ్ధిదారులు అధికారుల దృష్టికి తెచ్చారు. హౌసింగ్ డైరెక్టర్ డేవిడ్ విజయవాడలోని ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరలోనే బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలు నెమ్మదిగా సాగుతున్నాయని, పురోగతి సాధించాలని ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్లకు సూచించారు. కాలనీలో మౌలిక వసతుల అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్న లే అవుట్‌ను సందర్శించిన అధికారులు

దాడులు శోచనీయం : టిడిపి

ప్రజాశక్తి - వేంపల్లె

అధికారం ఉందనే అహంకారంతో వైసిపి నేతలు టిడిపి నాయకులపై దాడులు చేయడం శోచనీయమని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైసిపి నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. అధికార దర్పంతో ప్రతిపక్షాలను అణగదొక్కాలని దాడులు చేస్తున్నట్లు ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అయినా వారి కార్యక్రమాలు చేసుకొనే హక్కు ఉందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనేందుకు మాచర్లలో టిడిపి నాయకులపై జరిగిన దాడులే నిదర్శనమన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో వైసిపి అధికారంలోకి వచ్చాక ఫ్యాక్షనిజాన్ని పెంచి పోషిస్తోందని విమర్శించారు. పోలీసులు కూడా అధికార పక్షానికి మద్దతు పలకడం హేయమైన చర్యగా వారు పేర్కొన్నారు. సమావేశంలో పాపిరెడ్డి, మహమ్మద్ ఇదాయతుల్లా, సుధాకర్ రెడ్డి, గోగుల మల్లికార్జున, వీరభద్ర, డక్కా రమేష్, పోతిరెడ్డి శివ, అసం లక్ష్మి నారాయణ, అంబవరం గిరధర్‌రెడ్డి, అబ్దుల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

లాంగ్ జంప్ చేస్తున్న క్రీడాకారిణి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

స్థానిక అనిబిసెంట్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్, క్రాస్ కంట్రీ పోటీలు విజవంతంగా ముగిశాయి. 14,16 ఏళ్లలోపు బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి అహ్మద్‌బాషా తెలిపారు. 14 ఏళ్లలోపు బాలుర విభాగంలో ఇరువురు, 16 ఏళ్లలోపు బాలుర విభాగంలో నలుగురు, 16 ఏళ్లలోపు బాలికల విభాగంలో ముగ్గురు విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలను అందజేసారు. కార్యక్రమంలో వ్యాయామ సంచాలకులు నాగేశ్వరరావు, దిలీప్, వీరాంజనేయులు, శేఖర్, రమణ, ఈశ్వర్ పాల్గొన్నారు.

గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, ప్రొద్దుటూరు.

O.S.No : 436/2018

ఐ.గోపాల్‌రెడ్డి, S/o రోశిరెడ్డి, డోర్‌నెం.26/917, నాగేంద్ర నగర్, ప్రొద్దుటూరు. ...వాది

Vs

తమటం వెంకట గురివిరెడ్డి(పోతి), ఇతని వారసులు
2) తమటం గురుభరత్‌రెడ్డి, వయస్సు 26సం॥, S/o లేట్ వెంకట గురివిరెడ్డి, ప్లాట్‌నెం.304, ధారా అపార్ట్‌మెంట్, మైదుకూరు రోడ్డు, ప్రొద్దుటూరు, వైఎస్ఆర్ కడప జిల్లా. ...2వ ప్రతివాది

నోటీసు

పై కేసులో వాది పోతి అయిన తమటం వెంకటగురివిరెడ్డి నుండి రావలసిన ప్రామిసరి నోటు బాకి నిమిత్తం అతని వారసులైన రెండవ ప్రతివాది మరియు ఇతరులపై రాజశ్రీ కోర్టులో పై దావా దాఖలు చేశారు. ఇందులో పై కనిన 2వ ప్రతివాది హాజరు అగుటకు 28-12-2022వ తేదీన వాయిదా వున్నది. ఆ తేది ఉదయం గం॥10.00 లకు నీవు సొఓంతంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై తగు ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనంతట ఎక్స్‌పార్టిగా తీర్మానించబడును.

పి.సుబ్రమణ్యం
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు.

ఇ.పి.నెం. 174/2019
ఓ.ఎస్.నెం. 252/2018

గిద్దలూరు పురుషోత్తం, వయస్సు 45 సం॥లు, తండ్రి నడిపి వెంకటసుబ్బయ్య, హిందు, డోర్‌నెం.5/611, దేవాంగపేట, ప్రొద్దుటూరు టౌన్. ...పిటిషనరు/డి. హెచ్.ఆర్

Vs

పిట్టా లక్ష్మీదేవమ్మ & లక్ష్మిదేవి, 71 సం॥లు, భర్త లేట్ వెంకటయ్య, హిందు, గృహిణి, డోర్‌నెం. 5/573, వినాయకనగర్ వీధి, ప్రొద్దుటూరు టౌన్. ...రెస్పాండెంట్/జె.డి.ఆర్

నోటీసు

ఈ నెంబరు దావాలోని పిటిషనరు డిక్రీ బాకీ నిమిత్తం రెస్పాండెంట్/జె.డి.ఆర్. అయిన నీపైన పై కోర్టు నందు రూ.2,31,536,00 బాకీ రాకోరి ఇ.పి.దాఖలు చేసియున్నారు. నీ తాలూకు షెడ్యూలు ఆస్థిని వేలమునకు కోరి దాఖలా చేసియున్నారు. అందులో నీకు 03/01/2023వ తేదీనాగు వాయిదా వుంటున్నది.ఆ తేదీనాడు ఉదయం 10.30 ని॥ల పై కోర్టు నందు హాజరై ఏవేని ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలసినది. లేనంతట నీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 03/01/2023.

//By Order of the Court//

కె.సూర్యనారాయణ రెడ్డి
పిటిషనర్ తరఫు అడ్వకేటు, ప్రొద్దుటూరు.

టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న డబ్ల్యూహెచ్ఒ ప్రతినిధి

టీకా కార్యక్రమంపై తనిఖీ

ప్రజాశక్తి - చాపాడు

మండలంలో గర్భిణులు, బాలింతలు, అయిదేళ్లలోపు పిల్లలకు సంబంధించిన ఇమ్యునైజేషన్ (టీకా) కార్యక్రమం అమలుపై శనివారం డబ్ల్యూహెచ్ఒ ప్రతినిధులు డాక్టర్ సురేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపేట, అల్లాడుపల్లె, చాపాడు, పల్లవోలులో టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతివారం గ్రామాల్లో టీకా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నెలవారి టీకా పట్టికలో వేయడానికి అయిన సమయాన్ని పరిశీలించి సిబ్బంది టీకా వేయాల్సి ఉందన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా టీకాలు వేయించుకోవాలన్నారు. అనంతరం పిహెచ్‌సిలో ఇమ్యునైజేషన్ నిల్వ ఉంచే గదిని, రికార్డును పరిశీలించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్, డాక్టర్ శ్రీవాణి, సిహెచ్ఒ రాముడు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి : జడ్జి

మాట్లాడుతున్న జడ్జి బాబా ఫక్రుద్దీన్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

సమాజంలో సత్ప్రవర్తనతో మెలిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి షేక్ బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. స్థానిక సబ్‌జైల్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తప్పు చేసే ముందు కుటుంబాల గురించి ఆలోచించాలన్నారు. జైలు జీవితాన్ని గడిపిన వారు ఇక మీదట మళ్లీ ఇక్కడకు రాకుండా ఉండేందుకు ప్రయత్నించాలన్నారు. సొంతంగా న్యాయవాదులను పెట్టుకోలేని వారు తమకు తెలియజేస్తే ప్రభుత్వం తరపున న్యాయవాదిని ఏర్పాటు చేసి బెయిల్ అందిస్తామని తెలిపారు. న్యాయవాదులు పాలాజీ రవికుమార్, రామ్మోహన్, ఓబులేసు చట్టాలపై అవగాహన కల్పించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో 11న జాతీయ లోక్ అదాలత్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సబ్‌జైల్ సిబ్బంది, ఖైదీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో స్వచ్ఛత ర్యాలీ

ఎర్రగుంట్ల: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ జెండా ఊపి ప్రారంభించారు. నగర పంచాయతీ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి, పొడి చెత్తగా వేరు చేయాలని, వేరు చేసిన చెత్తను మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లు వాడరాదని ప్ల కార్డులు చేబూని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

మైదుకూరు : క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఐసిఇ మీద అవగాహన ర్యాలీ నిర్వహించారు. పురపాలక సంఘం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ సాగింది. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, వైస్ చైర్మన్స్ షరీఫ్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రాముడు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అరాచక పాలనకు నిదర్శనం

కడప అర్బన్: టిడిపి నాయకులపై వైసీపీ రౌడీలు దాడులకు పాల్పడటం రాష్ట్రంలో అరాచక పాలనకు నిదర్శనమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాడి చేసిన వైసీపీ గూండాలను వదిలేసిన పోలీసులు టీడీపీ కార్యకర్తల పై లాఠీ ఛార్జ్ చేయడం దారుణమని తెలిపారు. మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ రౌడీ మూకలు పోలీసుల సహకారంతో మరోసారి టీడీపీ శ్రేణులపై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. మాచర్ల టీడీపీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిని అదుపులోకి తీసుకోవడం పోలీసులు వైసీపీకి కొమ్ముకాయడమే అని తెలిపారు. మాచర్ల లో టీడీపీ నేతలపై, టీడిపి కార్యాలయంపై వైసీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలు ఏడాదిలో ఉండగానే వైసీపీ గూండాలు దాడులు, విధ్వంసాలతో ప్రజల్ని భయపెడుతున్నారని తెలిపారు. వైసీపీ అరాచక పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలయిందని పేర్కొన్నారు. వైసిపి చేస్తున్న అరాచకాలకు త్వరలో మూల్యం చెల్లించక తప్పదని తెలిపారు. వైసీపీ గూండాలను తక్షణమే అరెస్టు చేయాలని పేర్కొన్నారు.

850 ట్యాబ్‌లు మంజూరు

పులివెందుల టౌన్ : మండలానికి 850 ట్యాబ్‌లు మంజూరయ్యాయని ఎంఇఒ వీరారెడ్డి తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో శనివారం ట్యాబ్‌లలో సాఫ్ట్‌వేర్ నింపే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎని మిదవ తరగతి విద్యా ర్థులకు వీటిని మంజూరు చేసిం దన్నారు. మండలంలో 12 పాఠశాలలకు 850 వచ్చాయన్నారు.

IN THE COURT OF THE HONOURABLE 4th ADDITIONAL JUDGE:KADAPA.

G.O.P.No. 56 /2022

Alamuri Mahammad Sajith S/o. A. Babu, aged about 8 years, Minor Rep. by his Father Natural Guardian Alamuri Babu, S/o. Alamuri Chinna Sanjivu@ Saleem, aged 35 Years, Muslim,R/a. D.No. 44/73-6, Chemmumiapeta, KadapaCity, Kadapa District, Andhra Pradesh. **...Petitioners**

Vs

Nil. **...Respondnet**

NOTICE

పిటిషనరు పై కోర్టులో షెడ్యూలు దాఖలా ఆస్తి అమ్ముటకు గార్డియన్‌కు పర్మిషను ఇవ్వకోరి పిటిషను వేసినందున ఎవరికైనా ఆక్షేపణలు వున్న ఎడల పైకోర్టులో 29.12.2022వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై తెల్పుకోవలెను. లేనంత పరోక్షముగా తీర్మానించబడును అని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

SCHEDULE

Kadapa District, Kadapa Urban Sub-District, Chinthakommadinne Mandalam, Ippapenta Village, Panchayat, Chinnakampalle Village Polam.
Sarcar Punji D.No.3/B to an extent of Ac.2.94 Cents in it Plot No.23,24 to an extent of Ac.0.07 Cents 769 Sq. Links or 0.031 hectors site.
BOUNDED
East: 30 Links Width Road,West: Plot No.27, 28 site,North: Plot No.25 Site,South:Plot No.22 Site.
Plot No. 23 Measurements:
East to West on Northern Side 95 Links or 19.11 Meters, East to West on Southern Side 92 Links or 18.51 Meters, North to South on Eastern Side 41 Links or 8.24 Meters, North to South on Western Side 41 Links or 8.24 Meters.
Plot No.24 Measurements:
East to West on Northern Side 97 Links or 19.51 Meters, East to West on Southern Side 95 Links or 19.11 Meters, North to South on Eastern Side 41 Links or 8.24 Meters, North to South on Western Side 41 Links or 8.24 Meters.
Towards Three Cents Nine hundred thirty six Sq. Links or 190.51Sq. Yards site.

The above said plots Area Verasi towards Seven Cents Sevenhundred sixty nine Sq. links or 376.06 Sq. Yards site, in it site on Easterside Road Egress and Ingress having rights with all easementary rights.

S.MASTHAN VALLI,
Advocate,
D.No.2/592, Nagarajupeta, Kadapa.